31 YEARS
www.prajadarbar.net
# ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
PRAJADARBAR TELUGU DAILY
Editor : G.VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !
ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు
ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, ఉప్పల్, హైదరాబాద్
Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 24 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | THURSDAY, 08 MAY 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని

### సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
### అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
### ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
### 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
### ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
### అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ...(మిగతా 4లో)




## కృష్ణా నీటి అక్రమవాడకాలకు చెక్

### పలుచోట్ల టెలిమెట్రీ ఏర్పాటు చేయాలి
### పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి
### కేంద్ర జల సంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్




**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. ...(మిగతా 4లో)

## లంకాదహనంలాగా సైన్యం దాడులు

### ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్




**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు. హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

## పాక్‌పై ఆపరేషన్ సింధూర్

### ఆర్మీని చూసి గర్విస్తున్నామన్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సిందూర్ పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ రక్షణ కోసం మనమంతా




ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహవల్‌పూర్‌లోని జైష్-ఎ-మొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు- మురిడ్కేలోని లష్కరే-ఎ-తోయిబా వంటి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్స్ తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు- సమాచారం.

## భారత సైనిక పాటవానికి సెల్యూట్

### ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే : కెసిఆర్



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడు తున్నాని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత వీరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టుగా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

## పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

### హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదు
### ప్రకటన విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా గర్వభావాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'జై హింద్!' అంటూ ప్రారంభించిన ఆయన ప్రకటనలో, సాయుధ దళాల విజయంపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశ సరిహద్దుల్లో సైన్యం చూపిన ధైర్యాన్ని చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదని, నగరంలోని పరిస్థితులు పూర్తిగా అదుపులో ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఎక్కడైనా



అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా, వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భారతదేశం అంతర్భాగంలో కానీ, సరిహద్దుల్లో కానీ మనం ఎప్పుడూ గెలవాలని, ఎప్పుడూ ధైర్యంగా ఉండాలని, ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే భద్రతా చర్యలకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. అంతర్గత భద్రత విషయంలో కేంద్రం కఠినంగా ...(మిగతా 4లో)

## దేశంలో భయానక పరిస్థితులు లేవు

### ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలు
### నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సూచించారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడవద్దని అన్నారు. పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ మాక్‌డ్రిల్‌ను సీవీ ఆనంద్ పర్యవేక్షించారు. మాక్ డ్రిల్ అనంతరం సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించామని సీవీ ఆనంద్ తెలిపారు. రెండు నిమిషాల పాటు- సైరన్ మోగించి అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా మాక్‌డ్రిల్ చేశామని చెప్పారు. దాడులు జరిగితే తీసుకునే చర్యలు చేసి చూపించామని అన్నారు. క్షతగ్రాతులను తరలించే విధానంపై మాక్‌డ్రిల్ నిర్వహించామని తెలిపారు. అగ్నిమాపక, వైద్య సిబ్బంది చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించామని అన్నారు. ప్రస్తుత



పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్ చేపట్టామని తెలిపారు. జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మెరుగ్గా చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దని సూచించారు.

# శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన నరసింహారెడ్డి





**దేవరకొండ, మే 6, (ప్రజాదర్బార్):**

దేవరకొండ పట్టణంలోని విలేజ్ డెవలపింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కంప్యూటర్స్ అండ్ టైలర్ ట్రైనింగ్ ప్రోగ్రాం కొత్త బ్యాచ్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రారంభించిన చీత్రియాల పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం సంతోషకరమని, విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ యాజమాన్యాన్ని వారు అభినందించారు. విద్యార్థులు, మహిళలు టైలరింగ్ అండ్ కంప్యూటర్ రంగాలలో చక్కగా శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందుతూ మరొక ఉపాధి కల్పిస్తూ, శిక్షణా ఇచ్చిన యాజమాన్యానికి మంచి పేరును తీసుకొని రావాలని వారు ఆకాంక్షించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు నమ్మకం లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని, సమాజంలో ఉన్నత స్థాయిలను అధిరోహించాలని వారి ఆశాభావం చేశారు. ఈ కార్యక్రమంలో చందంపేట మాజీ ఎంపీపీ పార్వతి చందు నాయక్, చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, జయలక్ష్మి, వెంకటేష్, నాగేంద్ర, వెంకటరావు, రామయ్య లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**ప్రజాదర్బార్,కుత్బుల్లాపూర్, మే, 7,**

జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో "గ్రేస్ క్యాన్సర్ హౌండేషన్ మరియు బైబిల్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యశిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, ఈ వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగ పరుచుకోవాలి. మానవ సేవయే పరమావధిగా ముందుకు సాగుతున్న గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ కు, పేదలు అధికంగా నివసించే అయోధ్య నగర్ వంటి ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటుచేసిన బైబిల్ మిషన్ కు నా అభినందనలు. ఈ కార్యక్రమంలో బైబిల్ మిషన్ పాస్టర్ చిట్టి బాబు, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నదీమ్ రాయ్, ఎల్లా గౌడ్, విజయ్ హరీష్, శ్రీకాంత్, గుబ్బల లక్ష్మీనారాయణ, పందిరి యాదగిరి, అయోధ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యేసు, ఉపాధ్యక్షులు ఉమేష్ సింగ్, కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు బాల్ రాజ్ గౌడ్, సోమనర్సయ్య, మహిళా నాయకురాలు నర్మదా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# డాబర్ రియల్ యాక్టివ్ ఫ్రూట్ జ్యూస్ విడుదల

**హైదరాబాద్, మే 07 (ప్రజా దర్బార్) :**

భారత దేశంలోని ప్రముఖ నేచురల్ హెల్త్ అండ్ ఆయుర్వేద కంపెనీ డాబర్ ఇండియా లిమిటెడ్ నుండి భారతదేశం యొక్క ఇష్టమైన ప్యాకేజ్డ్ ఫ్రూట్ జ్యూస్ బ్రాండ్ రియల్, రియల్ యాక్టివ్ ఫ్రూట్ జ్యూస్ ప్రవేశపెట్టినట్లు డాబర్ ఇండియా లిమిటెడ్, మార్కెటింగ్ జిఎం ఫుడ్స్ మోనిషా ప్రషర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ వేసవి సీజన్లో అదనపు చక్కెర లేకుండా తయారైన రుచికరమైన, రిఫ్రెషింగ్ పండ్ల రసాల శ్రేణి అన్నారు.

# పెరిగిన రెమెడియం లైఫ్ కేర్ రైట్స్ ఇష్యు వృద్ధి రేటు

**హైదరాబాద్, మే 07 (ప్రజా దర్బార్) :**

ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు సరఫరా గొలుసు నిర్వహణలో భాగంగా ముడి పదార్థాల ట్రేడింగ్, పంపిణీలో ప్రత్యేకత కలిగి ఉన్న రెమెడియం లైఫ్ కేర్ లిమిటెడ్ రైట్స్ ఇషఢ్య కంపెనీ వృద్ధి పుంజుకుందని రెమెడియం లైఫ్ కేర్ లిమిటెడ్ హోల్ టైమ్ డైరెక్టర్ ఆదర్శ్ ముంజాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ రైట్ ఇషఢ్యకు ఇన్వెస్టర్లు, షేర్ హోల్డర్ల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. రెండో రోజు ముగిసేనాటికి 26.03 శాతం సబ్ స్క్రిప్షన్ లభించిందని తెలిపారు.

# వేములవాడలో 80 ఫీట్ల మేర రోడ్డు విస్తరణ పనులు చేపడతాం

### రహదారి నిర్మాణంతో భక్తులు, పట్టణవాసులకు ఎంతో మేలు

### గజానికి ధర ఎంతో ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదు

### భూ సేకరణ చట్టం 2013 ప్రకారం నష్టపరిహారం

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**వేములవాడ, మే -07, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

రాష్ట్రంతోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు, వేములవాడ వాసులకు ఎంతో మేలు చేకూరే ఆలయ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణ 80 ఫీట్ల వరకు చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.వేములవాడ పట్టణంలోని మూలవాగు నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ, భూసేకరణ విషయమై కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం వేములవాడ పట్టణంలో వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో సర్వే చేస్తుండగా పరిశీలించానని, గజానికి ధర ఎంతో తాను ప్రకటించలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. వేములవాడ పట్టణంలో 80 ఫీట్ల రోడ్డుకు మార్కింగ్ చేయడంతో పాటు, 315 కుటుంబాలకు భూ సేకరణ చట్టం 2013 ప్రకారం నష్టపరిహారం అంచనావేసి ఇవ్వనున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న వారికి గజానికి ధర ఎంతో ప్రభుత్వం నిర్ణయించలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నిర్వాసితులందరికీ ప్రభుత్వం నష్ట పరిహారం భూ సేకరణ చట్టం 2013 ప్రకారం అందజేస్తుందని తెలిపారు. భూ సేకరణ చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని భూ సేకరణ సర్వేలో పొరపాట్లు జరగకుండా పూర్తి చేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే అవార్డులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.

# ఉపాధి హామీ రక్షణ కోసంప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసన బోయిన.హుస్సేన్ పిలుపు

**హుజూర్నగర్ మే 7 ప్రజాదర్బార్**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కోసం, నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె , గ్రామీణ బంద్ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ పిలుపునిచ్చారుతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హుజూర్నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవరం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశము దగ్గరికి వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసు కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో, వ్యవ సాయ రంగంలో తిరోగమన సంస్కరణలు, విధానాలు అమలు చేసేందుకు ప్రయత్ని స్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీని ఎత్తివేయాలని కుట్రలను చేస్తూ అనేక కొత్త జీవోలను తెస్తూ కార్మికుల బతుకులతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించడం కరెక్ట్ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.10 కోట్ల మంది పైగా ఉపాధి హామీ కూలీలు ఉంటే అందులో 54.85 లక్షల మంది ఉపాధి హామీలో పని చేస్తున్నారని వారికి ఈ సంవత్సరము 12 కోట్ల పని దినాలు అవసరం ఉంటే కేంద్ర ప్రభుత్వము కేవలము 6.5 కోట్ల పని దినాలను మాత్రమే అనుమతించిందని అన్నారు. పెద్ద ఎత్తున కూలీల సంఖ్య పెరిగి పని దినాల డిమాండ్ పెరిగిన పరిస్థితులలో పని దినాలు పెంచేది పోయి ఎట్లా తగ్గిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి 2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజుకు కనీస వేతనం రూ. 600 ఇవ్వాలని, ఆధారిత చెల్లింపును నిలిపివేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను



ప్రారంభించాలని, ప్రమాద బీమా సౌకర్యము 10 లక్షలు ఇవ్వాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్ తో నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షేక్ సైదా. తేనె సీతారాములు. వ్యవసాయ కూలీలు తేనెలింగమ్మ. పోసనబోయినభద్రమ్మ. తేనెఎంకమ్మ. తేనెనర్సమ్మ. కనుకుట్ల అరుణ. పోసనబోయిన గోవిందమ్మ. పిట్టలయల్లేశ్వరి. ములకలపల్లి ఉపేంద్ర. జిట్టేబోయిన మంగమ్మ. జిట్టే బోయిన గోవర్ధన. సరిత. సిద్ధం వెంకమ్మ. జిట్టబోయిన మట్టమ్మ .జిట్టబోయిన వెంకటేశ్వర్లు. పోసన బోయినవెంకటేశ్వర్లు. బాలయ్య పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్



**ప్రజాదర్బార్,కుత్బుల్లాపూర్, మే, 7,**

కార్మిక వ్యతిరేక నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో సమ్మె నోటీసుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పోరేట్, అనుకూల, విధానాలను వ్యతిరేకిస్తూ దేశంలో ఉన్న మెజార్టీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 20వ తారీకు జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో సమ్మె నోటీసులు యాజమాన్యాలకు అందజేయడం జరిగిందని దేశవ్యాప్త సమ్మెకు యాజమాన్యాలు కూడా పూర్తి మద్దతు తెలియజేయాలని కోరడం జరిగిందని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను నేడు బిజెపి ప్రభుత్వం ఉన్న చట్టాలను రద్దుచేసి యజమానులకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తున్నారని 12 నుంచి 16 గంటల పనిని చట్టబద్ధత చేసి సామాజిక భద్రతా పథకాలకు నిధులు తగ్గిస్తున్నారని కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కుట్ర జరుగుతుందని కార్మికుల పని స్థలాల దగ్గర గేటు మీటింగులు కరపత్రాల పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటినీ తుంగలోకి తొక్కి స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా వెట్టిచాకిరి చేసే విధంగా లేబర్ కోడ్లను రూపొందించారని సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తూ సమ్మె చేయలేని పరిస్థితులను ఈ కోడ్ల ద్వారా తీసుకువచ్చి కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు అందుకే కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు నల్ల చట్టాలను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కార్మిక హక్కులను కాపాడుకునేందుకు ఈనెల 20వ తారీకు జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పసుల అంజయ్య.మండల నాయకులు కృష్ణ.సంతోష్.రాములు. తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల ద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవచ్చు..!

### సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ బి దిలీప్ కుమార్

**శాయంపేట,మే7 :**

శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం గ్రామంలో బుధవారం "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీసీఐ రైతులు, కో ఫార్మర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ బి దిలీప్ కుమార్ మాట్లాడుతూ.. నేల తల్లి ఆరోగ్యం కాపాడుకోవాలని, సాగు ఖర్చులు తగ్గించుకోవాలని అన్నారు. భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వేయడం సాగునీటిని ఆదా చేయడం భావితరాలకు అందించాలన్నారు. పంట మార్పిడి పాటిం చాలని, సుస్థిర ఆదాయాన్ని పొందాలని అదేవిధంగా జీవవైవిద్యాన్ని కాపాడి చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడలని మరొకసారి రైతులకు వివరించారు. ఇందులో భాగంగా ప్రజ్వల్ డైరెక్టర్ నాగేశ్వరరావు ప్రజ్వల్ (ఎఫ్ పి సిఎల్ ) ప్రాజెక్టులో భాగంగా కొత్తగట్టు సింగారం గ్రామంలో చేస్తున్నా కార్యక్రమాలను వివరించారు. అదేవిధంగా శాయంపేట పి యు మేనేజర్ జి మానస ప్రజ్వల్ శాయంపేట మండలంలో గ్రామాలలో చేస్తున్నా కార్యక్రమాల్లో భాగంగా సాయిల్ హెల్త్ లో ముఖ్య భాగమైన భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తల బృందం చేతుల మీదుగా భూసార పరిరక్షణ పోస్టర్, చీడపీడల సస్యరక్షణ



కోసం పోస్టర్ నీటి సంరక్షణ- జీవవైవిద్య పరిరక్షణ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్షేత్ర కార్యకర్త పి భానుమతి, షేక్ గౌస్ డి రవిచందర్, బి ప్రశాంత్, గ్రామ రైతులు ప్రజ్వల్ డైరెక్టర్ కుకిడి నాగేశ్వరరావు, మాడ బుచ్చిరెడ్డి, కే శ్రీనివాస్ పెంబర్తి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## భారత్ గర్జన సింధూరం మెరిసింది..

సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు. సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ - భారత ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోంది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు- ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్ని చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువాలాల పాటు పకడ్బందీగా తెరవెనుక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం. ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్ళీ కల్లో కూడా వూహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్‌కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజలకు అర్ధరాత్రి వేళ పాక్‌పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్షిృత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్‌తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్ధాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్‌లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు. హిందువా కాదా అని తేల్చుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారత్‌ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్‌ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు, పాక్ భూభాగంలోని మొత్తం 9 ఉగ్రస్థావరాల పై అర్ధరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహకందని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్ధితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా చూడాలి. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారత్చేసిన హెచ్చరికతో పాక్ దారికి రావాలి. లేకుంటే ప్రపంచ పటంలో పాక్ ఆనవాళ్లు కూడా ఉండవని గుర్తించాలి.

# రసవత్తరంగా సాగిన కుస్తీ పోటీలు

### నేటితో ముగిసిన ఎల్లమ్మ ఆలయం జాతర

### నాలుగు రోజుల పాటు వైభవంగా ఎల్లమ్మ జాతర

**నిజాంసాగర్ (జుక్కల్) మే 7, ప్రజాదర్బార్:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం జాతర ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం ఆలయం కమిటీ, గ్రామ పెద్దలు భాజా భజంత్రీలతో ఊరేగింపుగా వచ్చి ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కుస్తీ పోటీలను ప్రారంభించారు. ప్రతి సంవత్సరం ఎల్లమ్మ ఆలయం జాతర ఉత్సవాలను పురష్కరించుకుని నిర్వహించే కుస్తీ పోటీల్లో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి మల్లయోదులు పోటీల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కుస్తీ పోటీలు ప్రశాంతంగా జరిగాయి. ఎల్లమ్మ ఆలయం జాతర బుధవారం నాలుగవ రోజుతో ముగిసింది. చివరి రోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ఆనవాయితీ ప్రకారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ఒకరి కొకరు పోటాపోటీగా నువ్వా నేనా అన్న ట్లుగా మల్లయోధులు కుస్తీ పోటీల్లో తలపడ్డారు. కొబ్బరి కాయ కుస్తీ నుంచి ప్రారంభమై చివరి కుస్తీ పోటీ వరకు హెూరాహెూరీగా కొనసాగింది. కుస్తీ పోటీలలో విజయం సాధించిన మల్ల యోధులకు ఆలయ కమిటీ అధ్యక్షులు బంగ్లా ప్రవీన్ కుమార్, నాయకులు మంద బాల్ రాం, చాకలి రమేష్ కుమార్, పిట్ల సత్యనారాయణ నగదును అందజేశారు. ఈ కుస్తీ పోటీలను తిలకించ దానికి ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఎల్లమ్మను దర్శించుకు నేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### పశుపోషకులకు సురభి చియాన్ శ్రఖ్ల పథకం వరప్రదాయిని

# జిల్లా పశు వైద్య అధికారి శ్రీనివాసరావు

**కోదాడ, మే 07(ప్రజాదర్బార్):** కోదాడ పట్టణం లో సురభి చియాన్ శ్ర ఖ్ల పథకం లో పశువుల గుర్తింపు కార్యక్రమాన్ని బుధవారం జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక అధికారి డా .దాచేపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. మేలు జాతి పశు సంతతి సంరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు కేంద్ర ప్రభుత్వం అత్యంత పటిష్ట మైన ప్రణాళికతో భవిష్యత్ లో కాలంతో సంబంధం లేకుండా పాడి పోషణ ను లాభసాటిగా మార్చి పశుపోషకులకు అండగా నిలబడుతుంది అని అన్నారు. అనంతరం ఈ పథకం విశేషాలు వివరిస్తూ దేశంలో పదిలీటర్ల నుండి 15 లీటర్ల పాలిచ్చే పశువులను గుర్తించి వాటి జాతి ,వయస్సు ,ఈతలు ,రోజువారీ పాలదిగుబడి , వాటి తల్లి తండ్రి వివరాలు, మేత అలవాట్లు యజమాని వివరాలను



భారత్ పశుదాన్ అప్ లో ఆన్లైన్ ద్వారా అప్లోడ్ చేయడం జరుగుతుందని అలా సేకరించిన అత్యత్తమ పశువుల యాజమాన్యం సంరక్షణ పోషకులకు చేయూతకై పథక రూపకల్పనకు ప్రయత్నం జరుగుతుందని ఈ కార్యక్రమములో భాగంగా జిల్లాలో పది లీటర్ల పైన పాలిచ్చే అన్ని పశువుల వివరాలు పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని, పశుపోషకులు అట్టి పశువుల వివరాలు తమ పరిధిలోని పశువైద్యాధికారులను సంప్రదించి పశు వుల్ని నమోదు చేయించుకోవాలని సూచించారు. కోదాడ పరిసర ప్రాంతాల్లో 18 లీటర్ల వరకు పాలిచ్చే వి ఒక్కొక్కటి రెండున్నర లక్షల విలువ గల గే దేలు పశు పోషకుల వద్ద ఉన్నాయని ,వాటి పోషణలో శాస్త్రీయత పాటిస్తూ అధిక లాభాలు పొందాలంటే వీరందరికీ ఒక శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య ప్రతిపాదించగా జిల్లా అధికారి అనుమతి ఇస్తూ కావలసిన సౌకర్యాల ఏర్పాటుకి చేయూత ఇస్తామని రైతులను గుర్తించి త్వరలో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయుటకు ఆదేశించారు. ఈ కార్యక్రమములో సిబ్బంది రాజు,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం అంతం కావాలంటే మతోన్మాద ప్రభావం తగ్గాలి



**వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ మే 7**
మెజారిటీదైనా మైనారిటీ దైన ఉగ్రవాదం ప్రమాదమని ఉగ్రవాదం అర్థం కావాలంటే అంతం కావాలంటే మతోన్మాద ప్రభావం తగ్గాలని మతసామరస్యం వెల్లివిరియ్యాలని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర అన్నారు. సింగరేణి మండలం లోని గుంపెల్లగూడెంలో బుధవారం సిపిఎం నాయకులు ఎర్రబెల్లి వీరబాబు 17వ వర్ధంతి సభ నిర్వహించారు. పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు అధ్యక్షతన జరిగింది. స్తూపం ముందు జెండాను సిపిఎం సీనియర్ సభ్యులు ఎర్రబెల్లి లక్ష్మయ్య ఎగరవేశారు. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో కే నరేంద్ర మాట్లాడుతూ భారతదేశంలో కులాలు మతాలు జాతులు భాషలు ఇలా ఎన్ని రకాలుగా ఉన్నప్పటికీ ఐకమత్యంతో పరిఢవిల్లుతున్నదని దీనిని దెబ్బతీసేందుకు మతోన్మాద శక్తులు విదేశీ ఉగ్రవాద శక్తులు ప్రయత్నిస్తున్నాయని అందులో భాగంగానే కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి లో ఉగ్రవాదులు మతం పేరు చెప్పి ప్రాణాలు తీశారని వీటిని తిప్పికొట్టే విధంగా భారత ప్రజలు మతసామరస్యాన్ని పాటించారని ముస్లింలు సైతం ఈ దాడిని ఖండించారని ఇది భారత జాతి ఐక్యతకు నిదర్శనమని దీనిని కడవరకు గుర్తించాలని కే నరేంద్ర పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన ఎర్రబెల్లి వీరబాబు ప్రజల గుండెలలో ఊరిలో స్థూపమై నిలిచాడని ఆయన ఆశయ సాధన కోసం పోరాడటమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచి కార్మికులకు వేతనాలు పెంచమంటే డబ్బులు లేవంటూ ఏ సంక్షేమ పథకాన్ని తగ్గించాలో చెప్పాలంటూ ప్రజలకు కార్మికులకు మధ్య విభేదాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం ముఖ్యమంత్రి స్థాయికి తగదని విమర్శించారు. సంపద పెంచుతామని ఉద్యోగాలు సృష్టిస్తామని పెట్టుబడులు ఇప్పటి ముప్పడిగా వస్తున్నాయని వివిధ దేశాలు తిరిగిన ముఖ్యమంత్రి నోటి నుంచి ఇలాంటి మాట రావడం శోచనీయమని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు రైతుల ఆదాయం రెట్టింపు కనీసం మద్దతు ధర అమలు చేస్తామని చెప్పి మాట మరిచిందని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచకుండా కేటాయించిన నిధులు ఖర్చు చేయకుండా వ్యవసాయ కార్మికులకు అన్యాయం చేస్తున్నదని, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్ బిల్లులుగా తేవడం హక్కులను కాలరాయడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని వీటికి వ్యతిరేకంగా మే 20వ తారీకున జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుంపెనపల్లి నరసింహారావు, పార్టీ శాఖ కార్యదర్శి పాపినేని నాగేశ్వరరావు, పొట్లకాయల రమేష్ ,భాగం వెంకట అప్పారావు, జడల నాగేశ్వరరావు,చెరుకుపల్లి ఎంకన్న, వీరబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ ప్రారంభ వేడుకలకు స్వాగత తోరణాలు

**అల్వాల్, మే 7 (ప్రజాదర్బార్) :** హైదరాబాదులో మే 10 న నిర్వహించే మిస్ వరల్డ్ ప్రారంభ వేడుకల కోసం గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న నేపథ్యంలో బుధవారం అల్వాల్ సర్కిల్ లోని పలు ప్రధాన కాదల్ల వద్ద తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా మామిడి, అరటి ఆకులు, పూలతో స్వాగత తోరణాలను జిహెచ్ఎంసి సిబ్బంది ఏర్పాటు చేశారు. అల్వాల్ సర్కిల్లోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద, ఓల్డ్ ఆల్వాల్ చౌరస్తా, సుభాష్ నగర్, కౌకూర్ తుర్కపల్లి చౌరస్తాలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో జిహెచ్ఎంసి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రామ గ్రామాల్లో పుట్టపర్తి సాయిబాబా సేవా సమితి చలివేంద్రాలు ఏర్పాటు




**మోమి న్ పేట మే 6 ప్రజా దర్బార్.**
వికారాబాద్ నియోజకవర్గం లోని మోమిన్ పేట మండలం తో పాటు నవాబుపేట మండలంలోని వివిధ గ్రామాల్లో పుట్టపర్తి సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో నవాబుపేట జనం సాక్షి రిపోర్టర్ బి నవీన్ రెడ్డి తన సొంత ఖర్చులతో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షించ జగ్గా విషయమని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు జనం సాక్షి దినపత్రికలో మండల స్థాయి రిపోర్టర్గా పనిచేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు గీయడం గర్వించదగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు ప్రయాణికుల దాహార్తిని తీర్చడమే తన లక్ష్యమని నవీన్ రెడ్డి అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం



ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# కృష్ణా నీటి అక్రమవాడకాలకు చెక్

అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్ఏ సూచించిందని చెప్పారు. అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు- వెల్లడించారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ-ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ-ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

వ్యవహరించాలని కాంగ్రెస్ తీర్మానించినట్లు- తెలిపారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. చివరగా, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# ఎల్ఐసి ఏజెంట్‌కు ఘనంగా సన్మానం



**వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ మే 7**

ఇన్సూరెన్స్ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఎం.డి.అర్.టి ఏజెంట్ గా ఆరోసారి అర్హత సాధించిన కారేపల్లి కి చెందిన సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ ఇందుర్తి సురేందర్ రెడ్డిని బుధవారం ఎల్ఐసి సంస్థ వరంగల్ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్లు కె. సుధాకర్ బాబు, ఎం.సుబ్రహ్మణ్యన్,మార్కెటింగ్ మేనేజర్ ఎన్.గోపాలకృష్ణ లు ఘనంగా సన్మానించారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని ఇన్సూరెన్స్ కంపెనీల ఏజెంట్ల తో జరిగే మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ (ఎం.డి.అర్.టి) సమావేశానికి కొత్తగూడెం బ్రాంచ్ నుండి గత ఆరు సంవత్సరాలుగా అర్హత సాధించిన సందర్భంగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ డివిజన్ అధికారులు వరంగల్ లో తనను సన్మానించి జ్ఞాపిక ను అందించినట్లు సురేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా పాలసీదారులకు ఎల్ఐసి అధికారులకు సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



**దండేపల్లి, మే 7 (ప్రజా దర్బార్) :**

వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను దండేపల్లి మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు నలమాసు కొమరయ్య, రాస శరత్, కోశాధికారి గడ్డం శంకరయ్య, వర్తక సంఘం అధ్యక్షుడు గుండ రమేష్, కోశాధికారి గుండ రాజమౌళి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు రాసరాజన్న, మల్లూరి లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు పాత శ్రీనివాస్,నాయకులు గోలి కిషన్, గుండ రవీందర్, రాస శంకరయ్య, గోలి ప్రభాకర్, చిటుమల్ల మహేష్, మల్లూరు భూమన్న పాల్గొన్నారు.

# భూమి కోల్పోయిన రైతులకి పూర్తి నష్టపరిహారం ఇవ్వాలి

## ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు



**హుజూర్నగర్ మే 7 ప్రజా దర్బార్**

ఉమ్మడి మేళ్లచెరువు మండలం, వెల్లటూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ నూతనంగా నిర్మిస్తున్న ఇరిగేషన్ లిఫ్ట్ ముక్త్యాల కెనాల్ ఎత్తి పోథల పథకం కింద వెల్లటూరు గ్రామంలో సర్వే నెంబర్ల 505,472,478,451,453,454,444, 443,471,462,463,470 ఈ నెంబరు గల భూములలో పొలాలు,ఇండ్లు, ఇండ్ల ప్లాట్లు పూర్తి స్థాయిలో కోల్పోతున్నారు. ఈ ఎత్తి పోథల పథకం వల్ల వెల్లటూరు గ్రామస్థులకి నష్టం జరుగుతుంది. ఇంకా ఈ భూములకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం రాలేదని వెల్లటూరు గ్రామస్థులందరు జరిగిన గ్రామ సభలో పూర్తిగా వ్యతిరేఖిస్తూ గ్రామ సభ నిర్వహించడానికి వచ్చిన మేళ్లచెరువు ఎమ్మార్వో వెల్లటూరు గ్రామస్తులందరు కలిసి మా భూములకి, ఇళ్లకిఇళ్ల స్థలాలకి పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించేవరకు మా వెల్లాటూరు గ్రామంలో నిర్వహిస్తున్న నూతన లిఫ్ట్ ముక్త్యాల కెనాల్ లిఫ్ట్ పనులు నిలిపివేసి మాకు న్యాయం చెయ్యాలని వెల్లటూరు గ్రామ సభ నిర్వహించడానికి వచ్చిన ఎమ్మార్వో జ్యోతి కివినతి పత్రం అందజేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ వారితోఇట్టి విషయాన్ని తెలియజేసి మీకు న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వెల్లటూరు రైతులు, లిఫ్ట్ బాధితులు గుండా శివారెడ్డి,ఎ కోటిరెడ్డి.కె నాగరాజు, కె గురవయ్య, కె జాన్, కె.నాగరాజు, ఎస్ సుందరావు,బి కొండ, కె శ్రీను, ఎం నాగిరెడ్డి, కె శ్రీను, కె వీరాస్వామి, ఆర్ సైదులు, డి సైదులు కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండర్ ప్రకటన నెం. G/E.29/Tr/ టెండర్ ప్రకటన/06/2025-26 తేది: 05-05-2025 PUB/0522

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరఫున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ ట్రాక్షన్/ గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నెం.GTL-TRD-29-eTN-12-2025-26, పని పేరు: గుంతకల్ డివిజన్: TPTYW (తిరుపతి వెస్ట్) స్టేషన్ వద్ద సబ్ సెక్షనింగ్ మరియు పారలెలింగ్ పోస్ట్ (ఎస్ఎస్‌పి) వద్ద అదనపు బిఎమ్ ఏర్పాటు మరియు 2) గుంతకల్ డివిజన్‌లో GDR-RU-KPD సెక్షన్‌లో రస్టెడ్ క్యాంటీలివర్స్ రిప్లేస్‌మెంట్.

సుమారు విలువ: రూ. 92,77,061/-,

బయానా: రూ.1,85,600/-.

ముగింపు తేది మరియు సమయం: 30-05-2025న 15.00 గం.

గమనిక: 1. టెండరు డాక్యుమెంట్‌ను ఉచితంగా టెండరుదారులు www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.inకు లాగిన్ కాగలరు. ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్, గుంతకల్

ఓపెన్ టెండర్ నోటీస్ నెం. B-E29-TRD-TNDR-05-2025-26, తేది: 06-05-2025 PUB/0523

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు IREPS లో టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నెం. B-E29-TRD-TNDR-05-2025-26, పని పేరు: విజయవాడ డివిజన్- దువ్వాడ-విజయవాడ సెక్షన్‌లో రస్టెడ్ క్యాంటీలివర్ మరియు కాలం చెల్లిన ఇన్సులేటర్స్ రిప్లేస్‌మెంట్. సుమారు విలువ: రూ.3,23,11,949.26, పూర్తి చేయు కాలం: 12 నెలలు, బిడ్ సెక్యూరిటీ(బయానా): రూ.3,11,600, ముగింపు తేది: 26-05-2025న 15.00 గం.

క్ర.సం.1-టెండర్ ఫారం ధర: రూ. లేదు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ టిఆర్‌డి/విజయవాడ

ఓపెన్ టెండర్ నోటీస్ నెం. B-E29-TRD-TNDR-06-2025-26, తేది: 06-05-2025 PUB/0524

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకం దారు IREPS లో టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నెం.: B-E29-TRD-TNDR-06-2025-26, పని పేరు: విజయవాడ డివిజన్- గూడూరు-విజయవాడ సెక్షన్‌లో రస్టెడ్ క్యాంటీలివర్ మరియు కాలం చెల్లిన ఇన్సులేటర్స్ రిప్లేస్‌మెంట్. సుమారు విలువ: రూ.3,23,13,732.60, పూర్తి చేయు కాలం: 12 నెలలు, బిడ్ సెక్యూరిటీ (బయానా): రూ.3,11,600, ముగింపు తేది: 28-05-2025న 15.00 గం.

క్ర.సం.1-టెండర్ ఫారం ధర: రూ. లేదు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ టిఆర్‌డి/విజయవాడ

ఓపెన్ ఇ-టెండర్ నోటీస్ నెం. C.E.221/ELS/LGD/RC/394/25-26/04 తేది: 06-05-2025 PUB/0520

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు అనుభవం గల కాంట్రాక్టర్ల నుండి ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1. టెండర్ నెం. మరియు తేది: C/E.221/ELS/LGD/RC/394,తేది:06-05-2025 పని వివరణ: 3 ఫేజ్ లోకోమోటివ్స్ యొక్క 5 నెం.ల WAP7(7475/7775 kVA) ట్రాక్షన్ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్/రీవైండింగ్. సుమారు విలువ: రూ.1,67,76,052/-, బిడ్ సెక్యూరిటీ: రూ.2,33,900/-, టెండర్ ఫారం ధర: రూ. లేదు. కాంట్రాక్ట్ వ్యవధి: 36 నెలలు, ముగింపు మరియు తెరచు తేది మరియు సమయం:28-05-2025న 15.00 గం. మరియు 28-05-2025న 15.15 గం.

ఆఫర్ చెల్లుబాటు: టెండర్ తెరచు తేదీ నుండి 60 రోజులు

టెండర్ డాక్యుమెంట్ దాఖలు: www.ireps.gov.in వద్ద IREPS వెబ్‌సైట్ ద్వారా

టెండర్ నిబంధనలు/ ఇతర వివరాలు www.ireps.gov.in వద్ద IREPS వెబ్‌సైట్‌లో మా వెబ్‌సైట్‌లో టెండర్ డాక్యుమెంట్ లభించును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ టిఆర్ఎస్/లాలాగూడ

టెండర్ ప్రకటన నెం. SCR-BZA-SNT-EO1-OT-25-26 తేది: 06-05-2025 PUB/0521

దిగువ తెలిపిన పనుల కొరకు 02-06-2025న తేదీన 15.30 గం.వరకు దిగువ సంతకందారు భారత రాష్ట్రపతి తరఫున ఇ-టెండర్ కోరుచున్నారు.

క్ర.సం.1. టెండర్ నోటీస్ నెం. మరియు తేది: SCR-BZA-SnT-E01-OT-25-26, తేది: 06-05-2025. పని పేరు: విజయవాడ డివిజన్: సిగ్నల్ అండ్ టెలికాం డిపార్ట్‌మెంట్: దిగువ వాటికి సంబంధించి S&T పనులు: 1. విజయవాడ డివిజన్‌లో హై డెన్సిటి నెట్‌వర్క్ రూట్స్‌పై సమర్లకోట (SLO)- విశాఖపట్నం (VSKP) సెక్షన్ మధ్య గుల్లిపాడు (GLU) స్టేషన్ వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటు చేయుట. 2. గుల్లిపాడు (BZA-VSKP సెక్షన్): డౌన్ సైడ్‌పై అదనపు లూప్‌లైన్‌తో డబుల్ లైన్‌పై స్టాండర్డ్ లేఅవుట్ ఏర్పాటు కొరకు ప్రతిపాదన. టెండర్ విలువ: రూ.4,91,13,682.45, బయానా: రూ.3,95,600 ఆన్‌లైన్ లేదా బిడ్ సెక్యూరిటీ ద్వారా మాత్రమే, పూర్తి చేయు కాలం: 365 రోజులు, CTB: లేదు.

క్ర.సం.1. వివరణ: ముగింపు తేది మరియు సమయం: 02-06-2025న 15.30 గం.

1. కాగోరు టెండర్‌దారులు ఏదేని టెండర్‌కు మార్పులు/ సవరణను గమనించుటకు టెండర్ ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ www.ireps.gov.inను దర్శించవలసిందిగా సూచించబడుచున్నారు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (S&T), విజయవాడ

A0646

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.


# మే 20 న దేశవ్యాప్త జరిగే సమ్మెను జయప్రదం చేయండి

## కార్మిక వర్గానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు



**గోదావరిఖని టౌన్, మే 7(ప్రజాదర్బార్):**

మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతంకై ప్రచారంలో భాగంగా ఈరోజు సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 11A. గని వద్ద గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు ఐఎ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ... కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు కట్టు బానిసలను చేసే నాలుగు లేబర్ కోడలు మాకొద్దంటూ కార్మిక చట్టాల జోలికి వస్తే ఐక్య పోరాటాలతో కార్పొరేట్ విధానాలను పాతాళానికి తొక్కి పెడతామని కార్మిక వర్గం ఐక్యతతో చేసే ఐక్య పోరాటాలలో కార్మికులంతా భాగస్వాములు కావాలన్నారు. పాలకుల విధానాలను మార్చుకోకుంటే పాలకులనే మార్చే శక్తి కార్మిక వర్గానికి ఉందని గత పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చే ప్రభుత్వ విధానాన్ని గత పోరాటాల వారసత్వం స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా పోరాడాలని కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం మే 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ గేట్ మీటింగ్ కు ఎహ్ ఏం ఎస్ అధ్యక్షులు జక్కుల నారాయణ అధ్యక్షత వహించగా తిప్పారపు సారయ్య హెచ్ ఎం ఎస్ కేంద్ర నాయకులు, జి రాములు ఏ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు, సమ్ము రాజయ్య టీ ఎస్ యు ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఏడుకొండలు టీ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు, ఈ నరేష్ ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు, బి అశోక్ జి ఎల్ బి కే ఎస్ (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎం రాయమల్లు ఏఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కిరణ్ కుమార్ జీడికే 11A ఫిట్ సెక్రటరీ, చింతల శేఖర్ జి ఎల్ బి కే ఎస్ (ఐ ఎఫ్ టీ యు) ఆర్ జి వన్ డివిజన్ కార్యదర్శి,కుమారస్వామి టి ఎస్ యూ ఎస్ నాయకులు దామోదర్ రెడ్డి, ఎస్ రవీందర్. టీఎన్ టియుసి నాయకులు,ఫయాజ్, బేగ్.టీ ఎస్ యు ఎస్ బీరయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన ఉగ్రవాదులకు సైన్యం సెల్యూట్

## అంతిమయాత్రలో పాల్గొన్న సైనికాధికారులు

**లాహోర్, ప్రజాదర్బార్ :**



చనిపోయిన ఉగ్రవాదుల కోసం పాకిస్థాన్ కన్నీరు కారుస్తోంది. వారి అంత్యక్రియలకు హాజరై భారతదేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న దృశ్యాలు బయటికొచ్చాయి. ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకుంటామని పాకిస్థాన్ నిరంతరం అబద్ధాలు చెబుతూనే ఉంటుంది. మేమూ ఉగ్రవాదం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని మొసలి కన్నీరు కారుస్తూనే ఉండే పాక్ దుర్బుద్ధిని చాటుకుంది. పాక్ సైన్యానికి, ఉగ్రవాదులకు ఉన్న అనుబంధాన్ని ప్రపంచానికి తేటతెల్లం చేసింది. భారత వైమానిక దాడిలో మరణించిన లష్కరే తోయిబా ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉగ్రవాదులపై చర్య పేరుతో దాయాది దేశం ప్రపంచాన్ని ఎలా మోసం చేస్తుందో ఈ ఉదంతమే గుర్తు చేసింది.. భారత దాడిలో మృతి చెందిన ఉగ్రవాదుల కోసం పాకిస్థాన్ సైన్యం రోదిస్తోంది. లష్కరే తోయిబా ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అంత్యక్రియల ఊరేగింపులో పాకిస్థాన్ సైన్యం, పోలీసులు, ఐఎస్ఐ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు సుడిగాలి పర్యటన



షాద్ నగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం.. మీ ఎమ్మెల్యే కోసం అండగా ఉంటాం..

పలు అభివృద్ధి పనులు పాల్గొన్న మంత్రి

రోజుకు కోటి 40 లక్షల ఉచిత బస్సు టికెట్లు మహిళలకు అందిస్తున్నాం

నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్నాం

అంచలంచెలుగా పనులు పూర్తి చేస్తాం

ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం

నియోజకవర్గం అభివృద్ధికి మీ ఎమ్మెల్యే నిరంతర కృషివలుడు

నాట్కో ట్రస్టు యాజమాన్యాన్నీ అభినందించిన మంత్రి



**కొత్తూరు, మే 07 (ప్రజా దర్బార్):** షాద్ నగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని మీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోసం కూడా ఈ ప్రభుత్వం ఎప్పటికి అండగా నిలుస్తుంది అని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కొత్తూరు, నందిగామ మండలాలలో జరిగిన కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు నందిగామ మండలంలోని ఖాజీగూడ తండా, మేక గూడ,సంఘీ



గూడ, నందిగామ గ్రామాలలో పలు అభివృద్ధి పనులు,నూతన నిర్మాణ భవనాలను ప్రారంభించారు. ఖాజీ గూడ తండా లో గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ ఆలయనిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే దిశలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయడం ఎంతో అభినందించాల్సిన విషయమని ఆయన కొనియాడారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన మరుసటి రోజే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసి రోజుకు ఒక్క కోటి 40 లక్షల ఉచిత టికెట్లను అందజేస్తుందనీ ఆయన అన్నారు.

అదేవిధంగా రైతులకు 2 లక్షల రూపాయల చొప్పున రుణమాఫీని చేసి రైతు భరోసాను కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలోకి ఉన్న గ్రూప్ వన్, గ్రూప్ టు పరీక్షలను నిర్వహించలేదని దీంతో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రూప్ వన్, గ్రూప్ టు, గ్రూప్ ఫోర్ పరీక్షలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చి వారికి సముచిత న్యాయం కల్పించింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వారికి ప్రమోషన్ ఇవ్వడం కాకుండా ఖాళీ వున్న టీచర్ల పోస్టులను భర్తీ చేసింది అని ఆయన అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ళను నిర్మిస్తున్నట్లు ఇంకా మూడు సంవత్సరాల వ్యవధిలో ఇల్లు లేని ప్రతి ఒక్క నిరుపేదలకు ఇల్లు కట్టించి తీరుతామని ఆయన భరోసా కల్పించారు. నెట్కో ట్రస్టు యాజమాన్యం దాదాపు రూపాయలు ఐదు కోట్లతో నందిగామ మండలంలోని 3 అంగన్వాడీ భవనాలు ఒక గ్రామ పంచాయతీ భవనం, గ్రంథాలయం, కొత్తూరులో జిల్లా పరిషత్ పాఠశాలను మూడు కోట్లతో పాఠశాల నూతన భవనాన్ని నిర్మించడం పట్ల నాట్కో ట్రస్ట్ యజమాన్యంను ఆయన అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వమని రూ, 500 కే గ్యాస్ ను అందిస్తుందని నేరుగా గ్యాస్ పరిశ్రమల యజమానులకు బ్యాంకుల ద్వారా ప్రభుత్వం డబ్బులు చెల్లించి తిరిగి మహిళలకు వారి అకౌంట్ల ద్వారా డబ్బులను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సునీత, డిఇఓ సుశీందర్ రావు, తాసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో సిహెచ్ అరుంధతి, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ ఎంపీపీలు జంద గూడెం గోపాల్ గౌడ్, మంచన్ పల్లి శివ శంకర్ గౌడ్, జిల్లెల్ల రామ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు మాదారం నర్సింలు గౌడ్, సోమ్లా నాయక్, వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకుడు బాతుక దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జండగూడెం గోవర్ధన్ గౌడ్, రఘు,ఎల్లారం శేఖర్ రెడ్డి, గొంగళ్ళ హరినాథ్ రెడ్డి, కొమ్ము కృష్ణ, జంగ నరసింహులు, దేపల్లి కుమార్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, అంబటి ప్రభాకర్, పాండురంగారెడ్డి, కర్రోళ్ల సురేందర్, జనగ జగన్, చించేటి కృష్ణ గౌడ్,ఏదిర శ్రీకాంత్ గౌడ్, బంట్రపు జంగయ్య గౌడ్, జగన్ గౌడ్,నవాజ్ రెడ్డి,శేఖర్ గౌడ్, రాజు నాయక్, సూక్య నాయక్,లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.


**మహిళలతో కలిసి నృత్యం చేసిన మంత్రి. ఎమ్మెల్యే.**

నందిగామ మండలంలోని ఖాజీ గూడ తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం నూతన నిర్మాణంలో భాగంగా భూమి పూజకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గిరిజన మహిళలతో కలిసి వారి సంప్రదాయ నృత్యం చేశారు.



# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత-ఎమ్మెల్యే బాలు నాయక్

## వాసవి మాత, వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే





**దేవరకొండ, మే 7, (ప్రజాదర్బార్):** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ 12వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని వేద పండితుల మంత్రోచ్ఛరణం నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవానుగ్రహం, వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని 16వ వార్డులో కాలనీలోని సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దేవరకొండ పట్టణంలో 50కోట్ల రూపాయలతో ప్రతి వాడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తీసుకోవస్తా అని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న రైతాంగానికి ప్రతి సెంటుగుంటకు సాగునీరు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, PACs చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, మాజీ పట్టణ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ కౌన్సిలర్ జయ ప్రకాష్, మాజీ ఎంపీటీసీ నారాయణ,యువ నాయకులు సుభాష్ నాయక్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయని జమున మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నరసింహ, పిఎసిఎస్ చైర్మన్లు డా" వేణుధ రెడ్డి, కొండ్ర శ్రీశైలం యాదవ్, యూనిస్, కిన్నెర హరికృష్ణ, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్



**వెల్దండ మే 7( ప్రజాదర్బార్:)** క్రీడలు మానసిక ఉల్లా సాన్ని కలిగిస్తాయని వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఆర్పిఎల్ 5 సీజన్ పోటీలను అనిల్ కుమార్ సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఓటమిని చూసి నిరాశ చెంద కూడదని, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని పేర్కొన్నారు. యువత బెట్టింగ్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు.క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,చిన్న తనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాల న్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ పర్వతాలు క్రీడాకారులు నాగేష్ రాజు పురాన్ చంద్ శ్రీనివాస్ నిరంజన్ క్రాంతి రమేష్ రామార్జున్ వెంకటేష్ ప్రహ్లాద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



**మల్కాజిగిరి, మే 7, (ప్రజాదర్బార్):** మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రిరాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతు ల కల్పనకు పెద్దపీట వేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. బుధవారం ఆమె, డివిజన్ పరిధి లోని న్యూ వెంకటేశ్వరనగర్ లో 10 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృ ద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా నెరవేర్చుతు నని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకు లు మేకల రాముయాదవ్, బిఆర్ఎస్ కార్యక ర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పెండెం రామానంద్



**ప్రజాదర్బార్ (నర్సంపేట) 07 మే :** నర్సంపేట పట్టణంలోని 2వ వార్డు కమలాపురం నందు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు శ్రీ వెంకటేశ్వర రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథులుగా హాజరైన టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు ఇంచార్జ్ మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పంబి వంశీకృష్ణ, జిల్లా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి కాంపెల్లి విజేందర్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి నర్సంపేట పట్టణ అధ్యక్షుడు కంచు రవి, 9వ వార్డు అధ్యక్షుడు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేడబోయిన కుమార్, పూజారి సారంగం, పాతరాజు బాలరాజు, లోడే చిన్నరాజు, రాంరెడ్డి, గాదెగోని వీర సోమన్న, గాదెగోని అశోక్, షేక్ బాబా, ప్రశాంత్, పూజారి రాజేష్, శ్రీ వెంకటేశ్వర రైతు సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేతకిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ

**జహీరాబాద్ మే7( ప్రజాధర్బార్ )** ఝరాసంగం లో బుధవారం జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ కేతకీ సంగమేశ్వర ఆలయాని సందర్శించారు. ఆలయ సిబ్బంది ఎస్పీని ఆలయంలో కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు.

## మద్దిమల్ల మాజీ సర్పంచ్ జోగుల సుదర్శన్‌ను పరామర్శించిన కొండూరు గాంధీ



**ఎల్లారెడ్డిపేట, మే 07, ప్రజాదర్బార్ ప్రతినిది:**

రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో వీర్నపల్లి మండలం మద్దిమల్ల మాజీ సర్పంచ్ జోగుల సుదర్శన్ సతీమణి జోగుల సుజాత వారం రోజుల క్రితం హైదరాబాదులో గుండెపోటుతో మరణించగా ఎల్లారెడ్డిపేటలో దహన సంస్కారాలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల కో- ఇంచార్జ్ కొండూరు గాంధీ బాపు,సుదర్శన్ భార్యవియోగంతో దుఃఖంలో ఉండగా ఎల్లారెడ్డిపేట లోని తన స్వగృహానికి వెళ్లి పరామర్శించి,ఓదార్చారు.జోగుల సుజాత చిత్రపటానికి కొండూరి గాంధీ పూలమాల వేసి నివాళులర్పించారు. సుదర్శన్ కు కూతురు అన్విక (28 నెల నెలలు) ఉంది.ఈ సందర్భంగా సుదర్శన్ కు మనోధైర్యాన్ని కల్పించి అధైర్య పడవద్దని కుటుంబానికి అండగా నిలుస్తానని కుటుంబ సభ్యులను ఓదార్చారు గాంధీ బాపు వెంట నర్ర మహేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కో- ఆప్షన్ చాంద్ పాషా, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, నమిలికొండ శ్రీనివాస్, కొర్రి రమేష్, మరియు నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మర్ క్యాంప్

**పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రశంస**

**అధికారికంగా ప్రారంభించిన ఎంఈఓ కృష్ణ హరి**




**ఎల్లారెడ్డిపేట, మే 07, ప్రజాదర్బార్ ప్రతినిది:**

వేసవి కాలంలో విద్యార్థిని విద్యార్థులు ఎండల్లో తిరగకుండా స్కిల్స్ నేర్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట, బొప్పాపూర్, వెంకటాపూర్, గొల్లపల్లి, బండ లింగంపల్లి గ్రామాలలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లోని సమ్మర్ క్యాంపును ఎంఈఓ కృష్ణ హరి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు స్టిల్స్ ను ఆయా టీచర్లచే నేర్పించడం జరుగుతుందని అందులో భాగంగా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, యోగ, కంప్యూటర్, గేమ్స్ తదితర వాటిపై ప్రత్యేక క్లాసులు, శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ క్లాసులకు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూడాలని సూచించారు. అనంతరం పదో తరగతిలో 500 పై మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసించి, మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గెంట లత, పెద్దబడి ప్రధానోపాధ్యాయులు మనోహర చారి, ఉపాధ్యాయులు ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, హనుమాన్లు, శ్రీనివాస్, వేణుగోపాలరావు, స్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య సేవలు మరువలేనివి

**ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్యగౌడ్**

**ప్రజాదర్భార్, కుత్బుల్లాపూర్, మే, 7**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య సేవలు మరువలేనివని ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ కార్యాలయంలో దామోదర సంజీవయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ సమైక్య ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య చేసిన సేవలు మరువలేవని బ్రిటిష్ వాళ్ళు మన దేశాన్ని వదిలిన తర్వాత మొదటి పంచవర్ష ప్రణాళికలో ఆంధ్ర రాష్ట్ర దళితముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య సేవలు చేశారని అన్నారు నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచారు దేశంలోనే మొదటి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య కాంగ్రెస్ పార్టీ దళితుని ముఖ్యమంత్రి చేసిందని గుర్తు చేశారు అఖిలభారత కాంగ్రెస్ పార్టీకి జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు నెహ్రూ గాంధీ కుటుంబం ఎస్సీ ఎస్టీ బీసీలకు అనేకమైన రాజకీయ అవకాశాలు కల్పించిన చరిత్ర ఉందని అన్నారు విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేసి విద్యను అందించారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రాష్ట్రీ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అవిజెజేమ్స్. జాతీయ ప్రధాన కార్యదర్శి వైబాలరాజు. ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్.మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ. గడ్డమీద కలమ్మ. సత్య లక్ష్మి.సిహెచ్ లక్ష్మి.సులోచన. కాంగ్రెస్ నాయకులు యాదగిరి. శేఖర్.తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులు, పెన్షనర్లపై సిఎం వ్యాఖ్యలు అవమానకరం

**వారిని విస్మరిస్తే గత అనుభవాలు ఖాయం**

**అఖిల భారత పెన్షనర్ల సంఘం జాతీయ కార్యదర్శి లింగన్న**



**నిర్మల్,మే 7(ప్రజాదర్బార్, ప్రతినిధి)**

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లను అవమానించేలా సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయటం బాధాకరమని అఖిల భారత పెన్షనర్ల సంఘం జాతీయ కార్యదర్శి ఎం సి లింగన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు సి ఎం స్థాయికి తగవని, ఉద్యోగుల మనోభావాలను దెబ్బ తీసేలా ఉన్నాయని ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు వ్యతిరేకంగా పని చేసిన ప్రభుత్వాలను ఇంటికి పంపినా విషయం మరువరాదని ఆయన అన్నారు. నిర్మల్ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల మ్యాని ఫెస్టోలో తమకు న్యాయంగా రావాల్సిన సౌకర్యాలను అడగటమే తాము చేసిన నేరమా? అని ప్రశ్నించారు. రెండేళ్లుగా పదవీ విరమణ పొంది, రిటైర్మెంట్ ప్రయోజనాలు అందక మనోవేదనకు గురవుతున్న వారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయటం బాధాకరమన్నారు. చివరికి ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ సర్వీస్ కాలంలో పొదుపు చేసిన పిఎఫ్ బకాయిలు కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఒకవైపు రిటైర్మెంట్ ప్రయోజనాలు అందక, పిల్లల వివాహాలు చేయలేక, అనారోగ్య పరిస్థితులకు లోనై పలువురు రిటైర్డ్ ఉద్యోగులు మృతి చెందారని ఆవేదన వెలిబుచ్చారు. ఇదిలా ఉంటే దాదాపు 35 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేర్చటంలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులకు నగదు రహిత వైద్య సేవలు అందించలేకపోవటం దురదృష్టకరమన్నారు. ప్రజల కోసం, ప్రజల్లో ఒకరిగా పని చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను ప్రజల నుంచి వేరు చేసేలా వ్యాఖ్యలు చేస్తూ విభజించి పాలించు అన్న ధోరణి అవలంభిస్తున్నారని విమర్శించారు. గతంలో ఉద్యోగ వ్యతిరేక ధోరణి అవలంభించిన ప్రభుత్వాలకు ఎదురైన అనుభవాలు పునరావృతం అవుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ హన్మంత్ రెడ్డి, పి విలాస్, లోలం గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం






**మర్పల్లి మే 7. ప్రజా దర్బార్.**

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో బుధవారం నాడు ఉపాధి హామీ కూలీలకు విడ్స్ ( వాలంటరీ, ఇంటిగ్రేటెడ్, డెవలప్మెంట్, సొసైటీ) వికారాబాద్ జిల్లా కోటిపల్లి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆ సంస్థ కౌన్సిలర్ మహేష్ మర్పల్లిలో ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశంలో కూలీలతో మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమక్షంలో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యం ద్వారా కేంద్ర ప్రభుత్వం అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కూలీలకు కల్పిస్తున్న పలు ప్రమాద బీమా సౌకర్యాల గురించి తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, మరియు సుకన్య సమృద్ధి పథకాలపై కూలీలకు వివరించి అవగాహన కల్పించారు. ఆయా భీమా పథకాలలో లబ్ధిదారులు ఎంత డబ్బు చెల్లించాలి, ఎంత వయసు నుంచి ఎంత వయస్సు వారు చెల్లించాలి, ప్రమాద బీమా, జీవిత బీమా డబ్బులు ఎంత వస్తుంది అని ఆయన వివరంగా తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాలు, వాటి జాగ్రత్తలపై కూడా మరుపల్లి గ్రామ కూలీలకు అవగాహన కల్పించారు. విషింగ్ కాల్స్ ద్వారా జరిగే మోసాలు, ఆన్లైన్, ఏటీఎం కార్డుల స్కిమ్మింగ్ లలో జరిగే మోసాలు, క్యూఆర్ కోడ్ల ద్వారా, మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉచిత ఆఫర్ల పేరుతో జరిగే మసాలా గురించి తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తమ తమ బ్యాంకు ఖాతా నెంబర్లు గాని, ఆధార్ నెంబర్లు గాని, మొబైల్ నెంబర్లు గానీ ఆపరిచితులకు తెలుపరాదని అన్నారు. ఒకవేళ ఎవరైనా ఫైబర్ నేరాల ద్వారా మోసపోయినట్లు అనుమానం వస్తే, ఆలస్యం చేయకుండా 1930. అనే నెంబర్ కు ఫోన్ చేయాలని విడ్స్ కౌన్సిలర్ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ కౌన్సిలర్లు శ్రీకాంత్, మల్లేష్, మర్పల్లి ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన

# మహోజ్వల శక్తి అల్లూరి : అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్



**నిజామాబాద్ మే 07 : ప్రజా దర్బార్ ప్రతినిధి:**

అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా కోటగాల్లిలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పూల మాల వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భారత స్వతంత్ర సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహొజ్వల శక్తి అని ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రతేక అధ్యాయానికి నాంది పలికిందన్నారు. తెలుగు జాతి పౌరుషన్ని ప్రపంచానికి చాటిన వీర కిషోరం మన అగ్గిపిడుగు అల్లూరి అని పేర్కొన్నారు. మన్యం ప్రజల మాన, ప్రాణ రక్షణకు తెల్ల దొరలను ఎదురించి, గిరిజన జాతిని ఏకం చేసి అణగారిన గిరిజన జాతిలో విప్లవ చైతన్యాన్ని రగిలించి గేరిళ్ల యుద్ధ నైపుణ్యలను నేర్పించి బ్రిటిష్ సామ్రాజన్ని గడ గడలడించిన వీరుడు మన అల్లూరి. ఆ మహావీరుడు గిరిజన జాతికే కాదు యావత్తు భారత దేశానికే ఆదర్శప్రాయం. భారత మాత దాస్య శృంకాలను తెంచడానికి సాగిన సమరంలో తన ప్రాణాలను త్యాగం చేసిన వీరుడు అల్లూరి అని కొనియాడారు. అటువంటి మహనీయున్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోని సమాజంలో జరుగుతున్నా అన్యాయాలను ఎదురించే విధంగా, భారత దేశం (భారత మాత )కోసం అవసరం అయితే ప్రాణత్యాగానికి కూడా వెనుకడుగు వేయకూడని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నరేద్రమోదీ అల్లూరి సీతారామరాజు పోరాటాలకు గుర్తుగా 125వ జయంతి రోజు అజాది కా అమృత్ మహొత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో 30 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయాన్ని గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ది ఐ వరల్డ్ మల్టి బ్రాండ్ స్టోర్‌ను

# ప్రారంభించిన డాక్టర్స్ వి సూర్యనారాయణ రెడ్డి



**కరీంనగర్ క్రైమ్, మే 07(ప్రజాదర్బార్):**

ఈరోజు స్థానిక కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తా వద్ద కేసీ డయాగ్నొస్టిక్ సెంటర్ ఎదురుగా గల ది ఐ వరల్డ్ స్టోర్ ని డాక్టర్ వి.సూర్యనారాయణ రెడ్డి (డైరెక్టర్ చెల్మెడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ది ఐ వరల్డ్ , ఫ్రేమ్స్ %ు% మల్టీ బ్రాండ్ లెన్సెస్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. వారు అందిస్తున్నటువంటి ఉచిత కంటి పరీక్షల సేవలను కరీంనగర్ జిల్లా ప్రజలు తప్పకుండా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సందర్భంగా వారు మేనేజ్మెంట్ కి సిబ్బందికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి .చంద్రశేఖర్ (ఎమ్ ఎస్ ఆర్థో) ఆదిత్య కేర్ హాస్పిటల్ కరీంనగర్, డాక్టర్ వంశీ చక్ర శ్రీరామ్ (ఎంబిబిఎస్ డిఎన్బి ఆప్తాల ఒప్తలమోలోగి) నక్షత్రా ఐ క్లినిక్ మంకమ్మ తోట కరీంనగర్, ఏదుల రాజశేఖర్ మాజీ కార్పొరేటర్ 19 డివిజన్,వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ భూపాలపట్నం మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్ మరియు వ్యవస్థాపకులు తోట సత్యనారాయణ ( ఓ టీ అసిస్టెంట్) చెల్మెడ హాస్పిటల్ తెలంగాణ అనస్థీషియా అండ్ ఓ టి టెక్నీషియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్, తొవిటి సంతోష్ (ఆప్టోమెట్రిస్ట్), కుటుంబ సభ్యులు మేనేజ్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ ఫలాలు అందించేందుకే ప్రజా పాలన

**తోట శ్రీహరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు**

**వనపర్తి జిల్లా ప్రతినిధి మే07,( ప్రజా దర్బార్)**

కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా ప్రభుత్వం, చేస్తున్నా పాలన అని అడ్డాకుల మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యకుడు తోట శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యాక్రామాలు చేపడుతున్నాదని, ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేయడమే కాకుండా, గత ప్రభుత్వం చేసిన రుణాలను చెల్లిస్తూ ప్రణాళిక బద్దంగా ప్రజా సంక్షేమం నడుస్తున్నదని తెలియజేశారు.మాట ఇచ్చిన ఆరు గ్యారంటీ లను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నాదని కొనియాడారు రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్ 200 యూనిట్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, బిసి కమిషన్ ఏర్పాటు, కులగణన, రైతు కమిషన్ ఏర్పాటు, విద్యా కమిషన్ ఏర్పాటు, వైశ్య కార్పొరేషన్, రైతు కూలీలకు, రైతు భరోసా, సన్న వడ్లకు రూ,500 బోనస్, ప్రతి సంవత్సరానికి 55 వేల ఉద్యోగాలు,



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత, డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల, గ్రూప్ 1 పరీక్ష సక్సెస్ఫుల్, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు, జయ జయహె తెలంగాణ అధికారిక గేయం, గద్దర్ పేరిట నంది అవార్డు లు ప్రకటన,ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యాకార్తలకు మనవి చేయడం,...విటన్నిటిని ప్రజలోకి తీసుకెల్లి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే వారికీ కచ్చితంగా గుర్తింపు ఉంటుందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో.....ఇంకా అభివృద్ధి పనులు జరగాలంటే వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో, కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుడి గా కష్టపడి, కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని పిలుపునిచ్చారు.

# అ'పూర్వ' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భావోద్వేగ సన్నివేశాలు**

**వనపర్తి జిల్లా ప్రతినిధి మే07,( ప్రజా దర్బార్)**

25 ఏళ్ల తర్వాత కలుసుకున్న ఆ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒక్కరికి ఒక్కరు చూసుకొని భావోద్వేగ నికి గురైన సంఘటన పెద్దమందడి మండలం మద్దిగట్ల-మోజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోనిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనలో చోటు చేసుకుంది.

మద్దిగట్ల -మోజర్ల ఉన్నత పాఠశాల పదవ తరగతి 1998-1999 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు.మిత్రులంతా నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అందరూ ఆనంధంగా గడిపారు.ఈ సందర్భంగా మిత్రులంతా అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో సరదాగా గడిపారు.బలపం పట్టించి అ ఆ లు నేర్పిన గురువుల తో పాటు పదవ తరగతి లో పాఠాలు చెప్పిన గురువులందరిని సన్మానించారు. పాఠశాలలో చదువుకొని పదవ తరగతి పూర్తి అయిన తర్వాత.. ఉన్నత చదువులు చదివి కొందరు ఉద్యోగస్తు లుగా,మరి కొందరు వ్యాపారల, రాజకీయ వంటి రంగాలలో స్థిర పడిన వారు కొందరుకాగా మరికొందరు పుట్టిన ఊరు లోనే సొంత వ్యాపార లు చేస్తూ సెటిల్ అయ్యారు. 2015 లో కొందరు కలుసుకొని అప్పటినుంచి వీరందరూ ఒక గ్రూపుగా ఏర్పడి తమలో ఎవరికైనా సమస్యలు ఉంటే తోడ్పాడును అందించడం వంటివి చేస్తున్నారు. అందులో భాగంగానే మళ్ళీ 25 సంవత్సరాల తర్వాత బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమకు విద్యాబోధన చేసిన గురువులకు సన్మానం చేసి వారికి జ్ఞాపికలను అందజేశారు.గురు పాదాలకు పూల అభిషేకం చేసి వారి ఆశీర్వాదాలు అందుకున్నారు.ఈ కార్యక్రమం లో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాపన్న, డి రాములు, ఉపాధ్యాయులు రమేష్ గౌడు,శాంతన్న,విజయభాస్కర్ రెడ్డి, విమల లక్ష్మి, పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**కలెక్టర్**

**తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి**

**లారీల కొరత లేకుండా చూడాలని ఎమ్మార్వో కి ఆదేశం**

**తడిసిన ధాన్యం పరిశీలన**

**షాపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**



**నార్కట్ పల్లి మే 07 (ప్రజా దర్బార్)**

అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా తూకం వేసిన వెంటనే ధాన్యాన్ని లారీలకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ తెలిపారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం ,శాపల్లి శివారులోని ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇక్కడ లారీల సమస్య వల్ల ధాన్యం తరలించకపోవడంతో మంగళవారం రాత్రి కురిసిన వర్షం వల్ల దాన్యం తడిచిందని తెలుసుకొని కేంద్రంలోని ధాన్యాన్ని పరిశీలించారు.దాన్యం తేమను పరిశీలించి మాట్లాడుతూ తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీలకు పంపించాలని, మొత్తం కుప్పలన్నీ ఒకేసారి పంపించాలన్న ఉద్దేశంతో ఆగకుండా, ఒక లారీలో ఎంతవరకు ధాన్యం పంపడానికి అవకాశం ఉంటే అంతవరకు పంపించాలని ,తక్కిన ధాన్యాన్ని తర్వాత లారీలో పంపించాలని చెప్పారు.కొనుగోలు కేంద్రానికి లారీలు ఈ వారంలో ఎప్పుడు వచ్చాయని ?ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ నెల రెండు, ఐదో తేదీలలో లారీలు వచ్చాయని నిర్వాహకులు తెలుపగా,కాగా ఈనెల 2 న, తిరిగి 5 న కేంద్రం నుండి లారీలు ధాన్యాన్ని తరలించగా ఆ వివరాలు రికార్డులో పొందుపరచకపోవడంపై ఆమె వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ లారీలు వస్తున్నాయని,లారీల సంఖ్య పెంచాలని రైతులు కోరగా బుధవారం నుండి ప్రతి రోజు రెండు లారీలు కేంద్రం నుండి ధాన్యాన్ని తరలించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు.రైతులు ప్రతి బస్తాకు నాలుగు రూపాయలు చొప్పున లారీలో తరలించే ముందు తీసుకుంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఎవరు ఒక రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని, ఒకవేళ ఆలా ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. తహసిల్దారు తన ఫోన్ నెంబర్ను సెంటర్ ఇన్చార్జి కి ఇవ్వాలని, ఏవైనా సమస్యలు వస్తే రైతులు, నిర్వాహకులు తహసిల్దార్ కు ఫోన్ ద్వారా తెలియజేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రంలో రికార్డులను సరిగా నిర్వహించాలని నిర్వాహకుల ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్ ,ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి ,జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్, తహసిల్దార్ వెంకటేశ్వర్ రావు, మండల వ్యవసాయ అధికారి గౌతమ్, ఆర్ ఐ తరుణ్ తదితరులు ఉన్నారు.





## కొనుగోలు చేసిన ధాన్యాన్ని

# కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (08మే ):**

రైతు సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు త్వరగా తరలించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని పెంచికల్ పేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు క్రమ పద్ధతిలో టోకెన్లు జారీ చేసి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం త్వరగా రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాలనుండి తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించాలని, అకాల వర్షాలు, ఎండ తీవ్రత ఉన్న దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, గోనె సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ధాన్యంలో తాలు, దుమ్ము లేకుండా నిబంధనల ప్రకారం తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని రైస్ మిల్లును తనిఖీ చేశారు. బియ్యం గింజల నాణ్యత ప్రమాణాలు పాటించాలని, రైస్ మిల్లర్లు సి ఎం ఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌరసరవరాల శాఖ అధికారులు వినోద్ స్వామి, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తహసిల్దార్ వెంకటేశ్వర్, ఐకేపీ సిబ్బంది, గ్రామ సమాఖ్య సభ్యులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# చదువుతో ఉజ్వల భవిష్యత్తు

**ఎమ్మెల్యే కోవ లక్ష్మి**



**ఆసిఫాబాద్, ప్రజా దర్బార్:-**

చదువుతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలో పదో తరగతిలో అద్భుత ప్రతిభ చూపించిన విద్యార్థులకు బుధవారం రోజున తన నివాసం వద్ద విద్యార్థులను సన్మానించారు. అలాగే ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి ప్రతిభ సాధించిన విద్యార్థులలో కీలకపాత్ర ఉపాధ్యాయులదని స్పష్టం చేశారు విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని భవిష్యత్తులో తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం పాఠశాల యొక్క అధ్యాపకులకు సైతం సన్మానించారు ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ అధికారి రమాదేవి, డి సి డి ఓ శకుంతల, ఏసీ ఎఓ ఉద్ధవ్ , మరియు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కర్ణవేద కార్యక్రమంలో

# పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్



**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (08మే ):**

పెంచికల్ పేట్ మండలం దరగపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జెట్టి రాజన్న మనమరాలు శ్రీవాస్-అర్చన్ కూతురు చిన్నారి శ్రీకృతి కర్ణవేద కార్యక్రమం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సీడం గణపతి, సముద్రాల రాజన్న,చంద్రమౌళి,శంకర్ గౌడ్,సంజయ్ సింగ్ పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీకి హృదయపూర్వక ధన్యవాదాలు

**ప్రాణహిత చేవెళ్ల పథకంకు**

**23 కోట్ల 15 లక్షలు మంజూరు చేయడానికి కృషి**



**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి మే 6**

ప్రాణ హిత చేవెళ్ల నిధులు కేటాయింపు హర్ష నీయం, మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారికి ఇరిగేషన్ శాఖ మంత్రిఉత్తంకుమార్ రెడ్డి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు మిషన్ భగీరథ నీటిని మల్లన్న గుట్ట కామారెడ్డికి తరలించిన ఘనత షబ్బీర్ అలీ గారికి దక్కుతుందన్నారు, మాచారెడ్డి మండల కేంద్రంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ నునావత్ గణేష్ నాయక్ యువజన అధ్యక్షులు రాజిరెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు డైరెక్టర్ రాజలింగం మక్బూల్ రామచంద్రం. ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్.మైనారిటీ అధ్యక్షులు అస్లాం. గ్రామ అధ్యక్షులు బన్సీ నాయక్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మండల యుజన నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాలాభిషేకంలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరీ

# జయంతి వేడుకలు

**ముత్తారం,మే07(ప్రజాదర్బార్)**

ముత్తారం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం వైభవోపేతంగా నిర్వహించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పండ్లు,మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అమరేందర్రావు,ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అనంతుల సంతోష్,ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్,ఎల్లంకి సత్యనారాయణ,బీరవెల్లి మురళీధర్,మల్యాల వెంకట రాజం,కోటగిరి మారుతి,కోటగిరి అంజి ప్రసాద్,ఎల్లంకి రాజు,కోటగిరి సంతోష్,పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వాసవీమాత

# జయంతి వేడుకలు



**ఆసిఫాబాద్/పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (08మే ):** వాసవి కనక పరమేశ్వరి జయంతి వేడుకలను ఆలయ కమిటీ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలోని వాసవి ఆలయంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, శేఖర్ శర్మ, నరేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అష్టాదశ హారతులు నిర్వహించారు. వాసవి మాత జయంతిని పురస్కరించుకొని ఆలయంలో అభిషేకాలు చేపట్టారు. అనంతరం నిర్వహించిన కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం పట్టణంలోని పురవీధుల గుండా అమ్మవారి ఉత్సాహ విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించారు. ఆలయంలో అమ్మవారి ఉయ్యాల సేవ అనంతరం భక్తులకు మహాన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షకార్యదర్శులు, వాసివి క్లబ్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

**పెంచికల్ పేట్ లో.....**

వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా మండలంలోని కోదండ రామాలయంలో బుధవారం రోజు ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో కుంకుమ పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మరియు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన

### తెలంగాణ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి





**శాయంపేట,మే7 ప్రజాదర్బార్ :** శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన కొంగరి వెంకటయ్య మంగళవారం రాత్రి మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి బుధవారం మృతుడికి నివాళులర్పించి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం కొంగరి అకేమ్మ ఇటీవల మర ణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసారు. వీరితోపాటు శాయంపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ, బీజేపీ మండల నాయకులు చిట్టిరెడ్డి మల్లారెడ్డి, ఎర్ర రాకేష్ రెడ్డి, ఎర్ర తిరుపతిరెడ్డి కానుగుల నాగరాజు, లేడే శివ, మేకల సుమన్ పాల్గొన్నారు.

## అడవికి నిప్పు పర్యావరణానికి ముప్పు

### అడవిలోకి వాహనాలను తీసుకెళ్లొద్దు

### వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

### బాసర సర్కిల్ సిసిఎఫ్ శర్వానన్

**నిర్మల్, మే 7 (ప్రజాదర్బార్, ప్రతినిధి)** అడవికి నిప్పు పెట్టడం వల్ల పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లడంతో పాటు అడవి జంతువులకు ఇబ్బందులు గురవుతాయని బాసర సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ శర్వానన్ అన్నారు. బుధవారం నిర్మల్ సిసిఎఫ్ కార్యాలయంలో ఎఫ్డిఓ నాగిని భాను, నిర్మల్ ఎఫ్ఆర్ఓ రామకృష్ణారావులతో కలిసి పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావాలనే కొందరు వ్యక్తులు అడవికి నిప్పు పెడుతున్నారని తద్వారా వన్యప్రాణులు ఇబ్బందులకు గురవుతున్నాయని అన్నారు. అడవులకు నిప్పు పెడితే అటవీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవికాలంలో వన్యప్రాణులకు తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. తాగునీటి ఎద్దడి నివారణకు గ్రామపంచాయతీలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటున్నట్లు వివరించారు. చించోలి పార్కు సందర్శకుల సంఖ్యను పెంచి ఆదాయం వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.దిమ్మదుర్తి తుర్కమ్ చెరువు ల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పర్యాటకుల సంఖ్యను పెంచుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తురకం చెరువు వద్ద కాటేజీలు ఏర్పాటు చేసి పర్యాటకులు బస చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రకృతి అందాలను ఆస్వాదించే విధంగా సఫారీ వాహనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నామని వివరించారు. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా జీవించే వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రైవేటు వాహనాలను అడవిలోకి తీసుకెళ్తే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.




# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (08మే ):** భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని పెంచికల్ పేట మండలం దరోగపల్లి, చెడ్వాయి గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని పెంచికల్ పేట మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందని, ఈనెల 20వ తేదీ వరకు మండలంలోని 19 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామంలో 3 రోజులపాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి దరఖాస్తును నమోదు చేయడం జరుగుతుందని, ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండలంలో 3 బృందాలను ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకారం నిర్ణీత తేదీలలో ఉదయం 9 గంటలకు నుండి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సాదా బైనమాలు, లావుని పట్టా భూములు కొనుగోలు చేసిన వారి వివరాలు తీసుకొని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలకు సమస్యలకు సంబంధించి దరఖాస్తు నమూనాను ముందుగానే అందించడం జరుగుతుందని, దరఖాస్తులను సరిగా పూరించి రెవెన్యూ సదస్సులో అందించాలని, అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు వెంకటేశ్వర్ రావు, కవిత, శ్రీనివాస్,ఎంపీడీఓ ఆల్బర్ట్, రెవెన్యూ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.






## తాగునీటి సమస్య లేకుండా

# అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-** జిల్లాలో త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండల పరిషత్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో త్రాగునీటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. చేతిపంపులు చెడిపోయినట్లయితే అదే రోజున మరమ్మతులు చేపట్టి ప్రజలకు నీటిని అందించాలని తెలిపారు. బోరు బావులు, పైపు లైన్ల లీకేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, గ్రామాలలో త్రాగునీటి వనరులను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి అవసరమైన ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ఎండ తీవ్రత కారణంగా భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, ఆ ప్రాంతాలలో నీటి టాంకర్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట వ్యవసాయ బావులు, పంపు చెట్ల నుండి నీటిని నమోనాలను సేకరించి త్రాగేందుకు ఉపయోగపడతాయో పరిశీలించాలని, అవసరమైన నిధులను మంజూరు చేయడానికి, గ్రామపంచాయతీ నిధులను వినియోగించుకోవాలని తెలిపారు. ట్రాక్టర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసిన గ్రామాల వివరాల నివేదిక అందించాలని, గిరి గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవసరమైన మెటీరియల్ సిద్ధంగా ఉంచుకోవాలని, మండలంలోని 28 గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలపై దినపత్రికలలో వచ్చే కథనాలపై వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల జాబితా పారదర్శకంగా రూపొందించాలని, అర్హుల పేర్లు మాత్రమే జాబితాలో ఉండాలని, అనర్హుల పేర్లు ఉన్నట్లయితే సంబంధిత కార్యదర్శి, పరిశీలన చేసిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ సిద్ధిఖీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు, తొమ్మిది అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు సమర్థవంతమైన సేవలందించాలి

### ఎస్పీ శరత్ చంద్ర

### ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం

### అక్రమ రవాణాపై పటిష్ట నిఘా - ఎస్పీ

### వాడపల్లి పీఎస్, చెక్ పోస్ట్‌ని

### తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర



**దామరచర్ల మే 07 (ప్రజా దర్బార్)** పోలీస్ స్టేషన్లో ప్రజలకి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ వాడపల్లి పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది వివరాలు వారి పని యొక్క తీరు,పోలీస్ స్టేషన్ స్థితిగతులు తెలుసుకొని, స్టేషన్ రైటర్, లాక్ అప్, ఎస్.హెచ్. ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి మాట్లాడారు.పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ వారి పిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు సత్వర నాయం జరిగే విధంగా పనిచేయాలని తెలియజేశారు. సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగిన న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించే విధంగా పనిచేయాలని అన్నారు. అలాగే గ్రామ పోలీసు అధికారులు ప్రతి రోజు వారికి కేటాయించిన గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకం అవుతూ కొత్త వ్యక్తుల కదలికలు,సైబర్ నేరాలపట్ల అవగాహన సి.సి.టి.విల ప్రాముఖ్యత పట్ల అవగాహన పరుస్తూ నేరాల నియంత్రణ అదుపుకు కృషి చేయాలని అన్నారు.దొంగతనాలు జారగకుండా రాత్రి,పగలు గస్తీ నిర్వహించాలని అన్నారు.జిల్లా సరిహద్దు ప్రాంతం నుంచి అక్రమ గాంజా, పీడియస్ బియ్యం,అక్రమ ఇసుక రవాణా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాల పైన పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయలని అన్నారు.అనంతరం వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ తనికి చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లబ్ధి చేకూర్చాలని ఉద్దేశంతో సన్న వడ్ల పైన ఇస్తున్న బోనస్ ఆసరాగా తీసుకుని కొంతమంది దళారుల, మిల్లర్లు రైతుల పేరిట ఇతర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకుంటున్నారు వారిని ఇప్పటికే అక్రమంగా ధాన్యం తరలిస్తున్న 7 లారీలను గుర్తించి ఏడు కేసులు నమోదు కేసులు చేయడం జరిగిందని అన్నారు.మన జిల్లా సరిహద్దు ప్రాంతం అయిన వాడపల్లి, విజయపురి సాగర్ వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ద్వారా రెవిన్యూ అధికారులు సమన్వయంతో ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని ఎవరైనా దళారులు, ఏజెంట్లు ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవనీ హెచ్చరించారు.ఎస్పీ వెంట మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర రాజు,సి.ఐ పి.యన్.డి ప్రసాద్, వాడపల్లి యస్. ఐ శ్రీకాంత్ రెడ్డి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



## శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆరాధన, అన్నదానం

**హుజూర్‌నగర్ మే 7 ప్రజా దర్బార్** హుజూర్నగర్ పట్టణంలోని శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఈరోజు ఆరాధన కార్యక్రమం స్వామివారి శాంతికళ్యాణ నిర్వహించడం జరిగింది అనంతరం 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాయంత్రం స్వామివారి ఊరే గింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఎస్సై ముత్తయ్య రాష్ట్ర మున్నూరు కాపుసంఘ ఉపాధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందరావు విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు చేపూరి నరసింహ చారి రాగి శ్రీనివాసచారి కార్పెంటర్స్ అధ్యక్షులు గోదూరి బ్రహ్మచారి కార్యదర్శి ఉపేంద్ర చారి కోశాధికారి రాగి రాజశేఖర్ చారి రాళ్ల బండి శ్రీనివాసచారి శ్రీపాది నర



సింహాచారి పెద్దోజు సూర్యనారాయణ చారి కాతోజు శివా చారి చికాకుల హరీష్ చారి. కేశవరపు విజయ్ మహంకాళి శంకర్ సూరోజు శ్రీనివాస్ ఆచారి బ్రహ్మ చారి సోమాచారి పాపాచారి బ్రహ్మచారి లక్ష్మణాచారి పూజారి నవీన్ రుద్రోజు శ్రీనివాస చారి శ్రీపాదూ రంగయ్య చారి మంగాచారి. రాగి భద్ర చారి రావుల రమ చేపూరి పద్మ చికాకుల రామ సీతమ్మ స్వాతి నాగమ్మ వెంకటమ్మ పాల్గొన్నారు

## వృద్ధులు దివ్యాంగుల సమస్యల

# పరిష్కారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

**ప్రత్యేక ప్రజావాణి సందర్భంగా బుధవారం వృద్ధులు, దివ్యాంగుల నుండి అర్జీలు స్వీకరించిన కలెక్టర్**



**(ప్రజాదర్బార్/ మహబూబునగర్)**

వృద్ధులు, దివ్యాంగుల సమస్యల పరిష్కారం పట్ల పెద్ద వహించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో మొదటిసారిగా వృద్ధులు, దివ్యాంగుల కోసం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే ప్రత్యేక ప్రజావాణిలో తమ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని అన్నారు. తమ తమ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ అక్కడి అధికారులను ఆదేశించారు. ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో 38 మంది అర్జీలను కలెక్టర్ స్వీకరించి అక్కడే ఉన్న సంబంధిత అధికారులతో సమస్యల పరిష్కారానికి సమాలోచనలు చేశారు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తేగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఆర్డిఓ జోజప్ప, నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం, అర్బన్ తాసిల్దార్ గాంసిరాం, ఎల్ డి ఎం భాస్కర్, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారి నరసింహారెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు నాగభూషణం, బాలయ్య, మనోహర్ రావు, రాజసింహుడు, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సింహగర్జన సభను విజయవంతం చేయాలి

**సింహగర్జన సభ పోస్టర్ ఆవిష్కరణ**

**జిల్లా మెపా అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్**



**వెంకటాపూర్/ములుగు జిల్లా మే 07(ప్రజాదర్బార్):**

ముదిరాజుల సింహ గర్జన చైతన్య ర్యాలీని విజయవంతం చేయాలని ములుగు జిల్లా అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ కోరారు. బుధవారం మెపా వ్యవస్థాపకుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, మెపా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,రేగుల మొగిలి ముదిరాజ్, బీస రమేష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు,ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో పదివేల మంది ముదిరాజులతో నేడు మే 25, ఆదివారం ముదిరాజుల సింహగర్జన సభ, చైతన్య ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ ర్యాలీకి సంఘాలకు అతీతంగా రాష్ట్రంలో ఉన్న ముదిరాజులందరూ ఈ సభలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. అనంతరం ముదిరాజుల విద్య, ఉపాధి, రాజకీయ హక్కుల సాధనకై జరగబోయే సింహగర్జన సభకు సంబంధించిన,"పోస్టర్ ఆవిష్కరణ" చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు,జిల్లా నాయకులు రెడ్డి శ్రీనివాస్, నర్ర భద్రయ్య, అల్లం మహేందర్, నర్రా రవిశంకర్ ముదిరాజ్, మారబోయిన శ్రీనివాస్, కవటం మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి

**అంబెడ్కర్ పేరు పై విరాళాలు నిలిపివేయాలి**

**కుల మతాలకు అతీతంగా**

**అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ చేస్తాం**

**అంబెడ్కర్ పేరుతో వసూళ్లకు పాల్పడితే**

**వారిపై చర్యలు తప్పవు**

**ఆత్మకూరు అంబేడ్కర్ యువజన సంఘం**



**ప్రజాధర్బార్,(ఆత్మకూరు),మే 25 :**

అంబెడ్కర్ ఆశయాలను కుల మతాలకు అతీతంగా కొనసాగించాలని ఆత్మకూరు అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు.బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కొందరి దళిత నాయకుల సమక్షంలో ఎవరి ప్రమేయం లేకుండా వేసిన అంబెడ్కర్ యువజన సంఘం కమిటీని రద్దు చేస్తున్నామని అంబెడ్కర్ సంఘానికి అధ్యక్షులు ఎవరు లేరని అంబెడ్కర్ యువజన సంఘం నాయకులు తేల్చిచెప్పారు. ఆత్మకూరు మండల కేంద్రంలో అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణకు సరిపోను డబ్బులు సమకూర్చుమని సంఘ నాయకులు మంద రవి,బరుపట్ల కిరీటి,సంగె మహేందర్ తెలిపారు. ఇకనుంచి అంబెడ్కర్ విగ్రహం అడ్డుపెట్టుకొని వసూళ్లకు పాల్పడితే ప్రత్యేక్షంగా చెర్యలు తీసుకుంటామని సంఘ నాయకులు అన్నారు.గతంలో అంబెడ్కర్ విగ్రహం పేరు పై జమచేసి నగదును స్వాధీనం చేసుకుంటామని వీలైనంత త్వరగా అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కారణ చేస్తామని అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ పూర్తి అయ్యే వరకు మంద రవి,బరుపట్ల కిరిటీ,నత్తి చందర్, తనుగుల సందీప్, మంద చంద్ర మోహన్, బరుపట్ల అయోధ్య,సంగె మహేందర్,కొమ్ముల శ్రావణ్ ,కోగిల కోర్నెల్,కొందరి సంఘ నాయకులు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్,అంబెడ్కర్ సంఘం నాయకులు తనుగుల సాయి కుమార్,తనుగుల రఘు,తనుగుల సురేష్,బరుపట్ల రమేష్,తనుగుల రవి,సంజీవ,నాగరాజు,సంపత్,మంద రాజు,మంద రవి,తనుగుల శంకర్,పెరుమాండ్ల ప్రభాకర్,పెరుమాండ్ల శ్రీనివాస్,పెరుమాండ్ల శివ ,తనుగుల ఆనందం,జన్ను కోటి,నత్తి వెంకట్ పాల్గొన్నారు

# 8వ రోజు ఘనంగా శ్రీ భద్రకాళి భద్రేశ్వర్ల కళ్యాణోత్సవం

**జిల్లా పేరిక కుల సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు**

**అమ్మవారి సన్నిధిలో ఆల్ ఇండియా 12వ ర్యాంక్ సాధించిన పెరిక కులానికి చెందిన జిల్లా వాసి సాయి శివానిని సన్మానించిన పెరిక సంఘ పెద్దలు**



**వరంగల్ ప్రజాదర్బార్ మే 7:**

ప్రసిద్ధిగాంచిన ఓరుగల్లు శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు 8వ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం గం.ఎ4లకు నిత్యాహ్నికం పూర్తిచేసి చతుస్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి డోలోత్సవం నిర్వహించారు. ఉదయం భద్రపీఠ సేవ, సాయంకాలం అశ్వవాహన సేవపై అమ్మవారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాలలో 8 వరోజు ఉభయదాతలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కుల (పురగిరి క్షత్రీయ) సంఘం వారు వ్యవహరించారు. పెరిక కుల సంఘం వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎం.ఎల్.సి శ్రీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, అతిథులుగా నాయిని అమరేందర్ రెడ్డి నాయిని లక్ష్మా రెడ్డి తదితరులు అమ్మవారి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులను స్వీకరించారు. ఈ సందర్భంగా అనేకమంది పెరిక కుల ప్రముఖులు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదస్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి శోడషోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడిన తర్వాత హెరీమం చేశారు. సాయంకాలం అశ్వవాహన సేవ కూడా వైభవంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమాలకు ఉభయదాతలైన కమ్మసేవా సంఘం, వరంగల్ వారు పూజాదికములు నిర్వహింపజేయడమే గాక దాదాపు 2000 మందికి మహాన్నప్రసాదం అందించారు.

**అమ్మ సన్నిధిలో ఆల్ ఇండియా 12 వ ర్యాంకర్ కు సత్కారం**

ఆల్ ఇండియా సివిల్స్ లో 12వ ర్యాంకు సాధించిన వరంగల్ జిల్లా ఖీల వరంగల్ మండలం పెరిక కులానికి చెందిన సాయి శివానీని పెరిక కుల సంఘం నాయకులు భద్రకాళి అమ్మవారి సన్నిధిలో శాలువాతో ఘనంగా సత్కరించి చదువుల ఉపయోగ నిమిత్తం లాప్టాప్ ను బహుకరించారు. ఆమె ప్రతిభను ఈ సందర్భంగా పలువురు కుల పెద్దలు కొనియాడి చదువుల్లో సాయి శివాని నీ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోనీ లక్ష్యాన్ని సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెరికకుల సంఘం ప్రముఖులలో రాష్ట్ర వికలాంగుల సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న, మాజీ ఎం.ఎల్.సి బండి పుల్లయ్య, భద్రకాళీ బ్రహ్మోత్సవ కమిటీ పెరిక కుల సంఘం కన్వీనర్ ప్రొఫెసర్ వడ్డె రవీందర్, గౌరవ అధ్యక్షులు దిడ్డి నరేందర్, రాష్ట్ర నాయకులు చింతం లక్ష్మినారాయణ, డా? సంగని మల్లేశ్వర్, ఆక రాధాకృష్ణ, తిప్పని సిద్దులు, అంకటి ఉమామహేశ్వర్ రావు. ముత్తయ్య, డా? రాజేష్, అల్లం రాజేష్, డేర శంకర్, రాజేష్, శ్రీనివాస్, అప్పని సతీష్, డా? లక్ష్మణ్,బరుపాటి గోపి పాల్గొన్నారు.



## నూతన గ్రంధాలయ భవనం ప్రారంభించిన

# మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి

**కోటి 16 పదహారు లక్షల రూపాయలతో**

**నూతన గ్రంధాలయ భవనం నిర్మాణం**



**భద్రాద్రి కొత్తగూడెం మే 7 ప్రజా దర్బార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పరిధి లోని లక్ష్మీ కాలనీలో కోటి (16) పదహారు లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంథాలయం ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి, బుధవారం ప్రారంభించారు. మంత్రి వెంట భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి, పాటిల్ మరియు ఐటీడీఏ పీవో రాహుల్ పాల్గొన్నారు.

## ఆదివాసీలను

# హత్య చేయడమే బిజెపి లక్ష్యం

**-మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి!**

**-ఏజెన్సీ ప్రాంతాల్లో శాంతయుత వాతావరణం కల్పించాలి!**

**- ఉద్యమకారుల జేపీసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్య!**




**శాయంపేట,మే7 ప్రజాదర్బార్ :**

ఆదివాసీలను హత్య చేయడమే బిజెపి లక్ష్యమని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్య ఆరోపించారు. బుధవారం శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ కొమురయ్య మాట్లాడుతూ.. సహజ వనరులను కార్పోరేట్లకు దారదత్తం చేయడం కోసమే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులుగా ముద్రవేసి అమాయక గిరిజనులను చంపుతుందని మండిపడ్డారు. మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని వారితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరిపి, ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని కర్రెగుటలలో మోహరించిన కేంద్ర ప్రభుత్వ బలగాలను వెనక్కి రప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ప్రజాస్వామ్యంలో చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అరికెళ్ల దేవయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా నాయకుడు చింతల భాస్కర్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా నాయకుడు మిర్యాల కుమార్, వివిధ ప్రజాసంఘాల నాయకులు ధైనంపెల్లి సమ్మయ్య, ఊదాటి శ్రీను, కూకాటి నాగేశ్వరరావు, వంగరి సాంబయ్య తదితరులు పాల్గోన్నారు.

## మాతృ దినోత్సవం సందర్భంగా

# ప్రత్యేక కార్యక్రమం

**మామొరబుల్ సెలెబ్రేషన్' పేరుతో నిర్వహించిన కేర్ హాస్పిటల్స్**

**హైదరాబాద్, మే 07 (ప్రజా దర్బార్) :**

మే 11 మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ 'ఏ మామొరబుల్ సెలెబ్రేషన్' పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ వేడుకలో తల్లుల గొప్పతనాన్ని సెలబ్రేట్ చేశారు. మాతృమూర్తులు, పిల్లలు, కేర్ గివర్లు, సిబ్బంది అందరూ కలిసి ఆనందంగా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలికో లిమిటెడ్ వైస్-చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వనిత దాట్ల హాజరై, మాతృమూర్తుల శ్రమ, మమకారం, శక్తి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ సీఓఓ నిలేష్ గుప్తా, సీనియర్ ఓబ్స్టెట్రిషియన్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఎస్.వి.లక్ష్మి, సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్ శైలజ కంభంపాటి తల్లుల ఆరోగ్యం, కుటుంబాలలో వారి పాత్ర గురించి ముఖ్యంగా తెలియజేశారు. పిల్లల కోసం ఆటలు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ 'మదర్స్ హెల్త్' అనే ప్రత్యేక ఆరోగ్య ప్యాకేజ్ ను విడుదల చేసింది.



## ప్రభుత్వ లక్ష్యాలకు చేరువవ్వాలి

**వరంగల్ డిఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు.**

**సికెఎం ఆస్పత్రి, సంఘం గీసుకొండ ఆరోగ్య కేంద్రాల సందర్శన.**

**వరంగల్ ప్రజాదర్బార్ మే 7:**

వైద్య సేవలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు చేరువ కావాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. బుధవారం జిల్లాలోని సికేఎం హాస్పిటల్ వరంగల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర




వైద్యాధికారులకు నిర్వహిస్తున్న కాంప్రెహెన్సివ్ అబార్షన్ కేర్ శిక్షణ శిబిరమును సందర్శించినారు. అక్కడి ఆర్ ఎమ్ ఓ డాక్టర్ మురళి సిబ్బందితో కలిసి శిక్షణ వసతులను ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరము ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గీసుకొండ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ధర్మారం ఉకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సంగెంలో పర్యటించి వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి సిబ్బందికి సూచించిన ఆయన మాట్లాడారు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారనీ కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నది కాబట్టి ఎండాకాలం లో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటు వ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని ఎండ దెబ్బకు గురి అయిన వారికి ప్రథమ చికిత్స చేయాలని ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఎండా కాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఓ ఆర్ ఎస్ కార్నర్ పెట్టాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సికేం హాస్పిటల్ ఆర్ఎంవోలు డాక్టర్ మురళి, డాక్టర్ సత్యజిత్,డాక్టర్ వంశీకృష్ణ , పల్లె దావకాన డాక్టర్లు,ఎల్డి కంప్యూటర్ నాగరాజు, వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

### బీసీ కులాల గణన

## ఆర్ కృష్ణయ్య పోరాటఫలమే

ప్రజా దర్బార్, జడ్చర్ల :

బీసీ కులాల గణన ఆర్ కృష్ణయ్య పోరాటఫలమే దేశ జనాభా గణన లో బీసీ కులాల గణన చేపట్టాలని 70సంవత్సరాల బీసీల కళ, నిరంతరంపోరాడింది, బీసీ ఉద్యమ సంఘాలు మాత్రమే ఏ రాజకీయ పార్టీ ఇన్నాళ్లు సహకరించలేదు, బీసీ వాదాన్ని ఓట్లుగా మలుచుకోవాలన్న ఆకాంక్ష మేరకే కొ న్ని రాజకీయ పార్టీలు మా ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులం గణన కోసం ముందుకు వచ్చిందని బీసీలను మభ్య పెట్టాలని చూస్తున్నారు.ఏప్రిల్ నెల 30తారీకు నాడు ప్రధాని మోడీ గారి అధ్యక్షతన జరిగిన రాజకీయవ్యవహారాల కేంద్రకమిటీ సమావేశం లో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ త్వరలో చేపట్టిబోయే దేశ జనాభా గణన లో కుల గణన చెప్పడతామని ప్రకటించడా న్ని యావత్ భారతదేశం లోని బీసీ ఉద్యమసంఘాల నాయకులు, ఆ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు స్వాగతిస్తున్నారు. ప్రకటన వెలువడగానే , కేంద్ర ప్రభుత్వం కులగనన నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం మేమేనని ప్రతి పక్షనాయకులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ గారు ఒకపక్క మీడియా సమావేశాలలో మాట్లాడుతున్నారుబాగుంది కానీ, వర్షాకాల పార్లమెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ల బిల్లు గురించి గానీ ,, బీసీ కులాలగణన గురించి కానీ, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు గురించి కానీ ఎందుకు మాట్లాడలేదని బీసీమేధావులు, ఉద్యమకారులు, విద్యా వేత్తలు రాహుల్ గాంధీని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన.కులాలగణనభారతదేశానికి దిక్సూచి అని దేశంలో తొలిసారి మేమే కులాల గణన చేపట్టామని మా వల్లే కేంద్ర ప్రభుత్వం దేశ జనాభాగణన లో కులాల గణన ను చేపట్టడానికి ముందుకు వచ్చిందనితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోపక్క గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని బీసీ శ్రేణులు బహిరంగంగా విమర్శిస్తున్నారు, బి ఆర్ ఎస్ ప్రభుత్వం హాయంలోనిర్వహించిన సకలజనుల సర్వేలో 52 శాతంపైగా బీసీల జనాభా లెక్కలు ఆ తర్వాత కాలంలో కెసిఆర్ గారు తమ ప్రభుత్వ హాయంలో 17 కులాలనుబీసీ జాబితాలో చేర్చడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 60 శాతం పైగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల లెక్కలను తక్కువగా చూపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బీసీలను రాజకీయంగా అణచి వేయాలని చూసిన తీరు బీ సీలు ఇంకా మర్చిపోలేదు.ఆరు గ్యారంటీ లతోపాటుమా ఏడవగ్యారంటీ సామజిక న్యాయమని, పాలితులను పాలకులను చేయడమే మాప్రభుత్వధ్యేయమని ప్రకటించి ప్రభుత్వపరమైన నామినేటెడ్ పోస్టులను అగ్రకులాలకు కట్ట బె డుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి తీరు వ్యతిరేకతకు నిదర్శనం. భారతదేశంలో తొలిసారిగా బాహాటంగాబీహార్రాష్ట్రముఖ్యమంత్రి నితీష్ కుమార్ గ తప్రభుత్వహయాంలో ఎన్ని అవరోధాలు ఎదురైనా, అగ్రకులాల వారు కోర్టుకెక్కి అడ్డుకోవాలని చూసినా మొక్కవోని ధైర్యంతోకులాల ఘనంగా కులాల గణన చేపట్టి రాష్ట్రంలో బీసీలు 65 శాతం పైగా ఉన్నారని బహిరంగంగా లెక్కలను ప్రకటించారు.



తెలుగు రాష్ట్రాలతో పాటు , పార్లమెంట్ వరకు, గత 48 సంవత్సరాలుగా నేటి వరకు, బీసీల హక్కుల సాధన కోసం,, దేశ జనాభా గణన లో దేశవ్యాప్తంగా బీసీ కులాల గణన చేపట్టాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు రంగంలో కూడా, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బి సీ అట్రాసిటీ చట్టాన్ని తేవాలని అలుపెరుగని పోరాటం చేస్తున్న ఉద్యమ సూర్యుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారి పోరాటం వల్లే కేంద్ర ప్రభుత్వందేశ జనాభా గణన లో కులాల గణన చేపట్టడానికి ముందుకు వచ్చిన విషయం.

### పేదల సొంతింటి కల

## ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమవుతుంది

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**భద్రాచలం నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**వివిధ అభివృద్ధి పనులకు, శంకుస్థాప నలు ,ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి**



**భద్రాద్రి కొత్తగూడెం మే 7 ప్రజా దర్బార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ని యోజకవర్గంలోని చర్ల,దుమ్ముగూడెం, భద్రాచలం మండలాలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీ నివాసరెడ్డి



బుధవారం పర్యటించారు. చర్ల మండలంలోని సుబ్బంపేట గ్రామంలో ఇరవై లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం, లక్ష్మీ కాలనీలో కోటి పదహారు లక్షల రూ పాయలతో నిర్మించిన గ్రంథాలయ భవ నాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం చర్ల మండలం సుబ్బంపేట గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు వాసం ముసలయ్య ఇంట్లో భోజనం చేసారు.తేగడ గ్రామంలో ఇందిర మ్మ ఇల్లు లబ్ధిదారుల పుల్లరి సరోజినీ భర్త సుధాకర్ ఇందిరమ్మ గృహ నిర్మా ణానికి శంకుస్థాపన చేశారు.

**దుమ్ముగూడెం మండలంలో..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం చిన్న బండి రేవు గ్రామ పంచాయతీ లో 74.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు నకరికంటి వెంకటలక్ష్మి భర్త రవి కిరణ్ ఇంటి నిర్మాణ పనులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమవుతుందని భా వించి పూరి గుడిసెల్లో ఉంటూ పేదవారు కలల కంటున్న సొంతింటి కలను నెరవేర్చే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వం తీసు కుం దని తెలంగాణ రాష్ట్రం రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొం గిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16 నెలలో దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపా యలు ఇవ్వడం జరుగుతుందని, ఇతర రాష్ట్రాల్లో ఇల్లు కట్టుకోవడానికి ఆ ప్రభు త్వాలు కేవలం లక్ష రూపాయలు ఇచ్చి ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా గాలికి వదిలేయడంతో ఆ ప్రజలు సొంతింటి కలను నోచుకోలేక పోతున్నారని,ఇంది రమ్మ రాజ్యం వచ్చిన తర్వాత పేదోడి కల నెరవేర్చేందుకు ఐదు లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.పేద గ్రామీణ ప్రజలు వారి సమస్యలను తెలు సుకోవడానికి తప్పకుండా గ్రామ పంచా యతీకి వస్తూ ఉంటారని గ్రామంలోని సమస్యలు పరిష్కరించే దిశగా అవకాశం కల్పించడానికి గ్రామపంచాయతీ నిర్మా ణం చేపట్టడం జరిగిందని,అలాగే మండ లం మరియు గ్రామీణ ప్రాంతాలలో ఉండే గిరిజన విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయం నిర్మాణం చేపట్టి ప్రారం భించడం జరిగిందని అన్నారు.సంబం ధిత గ్రంథాలయ నిర్వాహకులు విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన ముఖ్యంగా కెరీర్ గైడెన్స్‌కు సంబంధించిన పుస్తకాలు, డీఎస్సీ, నీట్ జేఈఈ విజ్ఞానానికి సంబం ధించిన పుస్తకాలతో పాటు విశాలంగా కూర్చొని చదవడానికి సౌకర్యాలు కల్పిం చాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంక ట్రావు,పిఎస్పీసీ చైర్మన్ రవికుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఆర్డీవో దామోదర్ రావు,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,హౌ సింగ్ పీడీ శంకర్, డి ఆర్ డి ఓ విద్యా చందన,తాసిల్దార్ శ్రీనివాస్,ఎంపీ ఓ మ స్తాన్ అలీ మరియు ఇతర శాఖల అధికా రులు తదితరులు పాల్గొన్నారు.



### సేంద్రీయ వ్యవసాయ సాగుపై

## రైతులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం మే 07 ప్రజా దర్బార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సుబ్బంపేట గ్రామపంచాయతీ కార్యాల యం ముందు గిరిజన రైతులతో ఆయన వ్యవసాయంలో పాటించవలసిన మెల కువలు రైతులకు సేంద్రీయ వ్యవసాయ సాగు పై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైతులకు బుధవారం అవగాహన కల్పిం చారు.తక్కువ పెట్టుబడితో సేంద్రియ సాగు చేసి అధిక పంటలు పండించి అధిక దిగుబడులు సాధించే విధంగా అడుగులు వేయాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చర్ల మండలంలోని రైతు లు ఎక్కువ శాతం మిర్చి పంటలు పండి స్తారని ఒకే రకమైన పంటలు వేయడం వలన గిట్టుబాటు ధర లేక పండిన పంట ను దళారుల పాలు కాకుండా మేలుర కమైన విత్తనాలతో చాప్ట సంబంధించిన మిరప పంటలను పండించి అధిక లాభా లు ఇచ్చే మామిడి తోటలు,మునగ పంట లుతో అధిక లాభాలు పొందవచ్చని అ న్నారు.ఈ పంటలకు కావలసింది కేవలం గ్రామాలలో దొరికే సహజ వనరులతో ఈ పంటలు పండించవచ్చని,ప్రతి గ్రామంలో ఈజీఎస్ పనులు చేసుకోవచ్చని ఆప నుల ద్వారానే మన పంట పొలాలలో పాం పౌండ్స్ నిర్మాణం చేసుకొని చేపల పెంపకం ద్వారా ఉపాధి పొందవచ్చని, ప్రస్తుతం మన జిల్లాలో మునగ పంటలు 600 వరకు రైతులు వేసి అధిక లాభాలు పొందుతున్నారని,మునగ కాయలతో పాటు మునగ ఆకులు ఎండబెట్టి పొడి చేసి కిలో 3000 రూపాయల చొప్పున అమ్మకాలు చేసుకోవచ్చని, మునగ గింజలతో నూనె తీసి అమ్ముకుంటే అధిక లాభాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏ ఎస్సీ చైర్మన్ రవికుమార్,ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్,ఆర్డీవో దామోదర్ రావు గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి అవగాహన సదస్సులు

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్**

**10న జరిగే భూ భారతి సదస్సుకు రానున్న మంత్రి పొంగులేటి**

**రేగొండ భూ భారతి సదస్సులో వెల్లడించిన ఎమ్మెల్యే**



**భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మే 7.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూ భారతి పైలట్ మండలమైన రేగొండ మండలంలోని రేగొండ, భాగిర్తిపేట గ్రామాలల్లో (బుధవారం)తహసీల్దార్లు శ్వేతా, సత్యనారాయణ ల ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సుల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోప భూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టాల జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సులువైన మరియు పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రజలకు ఆధార్ కార్డు ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, 10వ తేదీన రేగొండ మండలంలో ఒక గ్రామంలో జరిగే భూ భారతి అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు, రైతులు ఉన్నారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక

THURSDAY, 8 MAY 2025

# పార్టీ కోసం పని చేసేవారికే పదవులు





**వికారాబాద్ జిల్లాప్రతినిధి, మే07(ప్రజాదర్బార్)**

కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాం మోహన్ రెడ్డి,వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి లు అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్ లో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎ ఐ సిసి ప్రధాన కార్యదర్శి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో మీటింగ్ పెట్టడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం కొరకు గ్రామ స్థాయి వరకు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. నియోజకవర్గ స్థాయి లో మీటింగ్ లు పెట్టాలని చెప్పారు. ఎవరైతే 2017 కంటే ముందు పార్టీ లో ఉన్నవారికి నూతన మండల అధ్యక్షులుగా, పార్టీ అధ్యక్షులుగా అవకాశం లో ఇవ్వాలని పార్టీ అధిష్టానం నుంచి ఆదేశాలు అని అన్నారు. 3 సంవత్సరాల కంటే ఎక్కువ పార్టీ పదవుల్లో ఉంటే వారిని పై పదవులను ప్రోత్సహిస్తూ వేరే వారికి అవకాశం ఉంటుందన్నారు. కేసీఆర్ గత 10 సంవత్సరాల నుంచి మన ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని, జిల్లాకు సాగునీరు ఇవ్వకుండా, జిల్లాను ముక్కలు చేసి అభివృద్ధి కాకుండా చేశారని తెలిపారు. ఉమ్మడి రంగా రెడ్డి జిల్లాకు సాగునీరు, తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే టిఆర్ ఆర్ తెలిపారు. వికారాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని చెప్పారు. వికారాబాద్ జిల్లా లో అంతర్భాగం అయినటువంటి కొడంగల్ లో మెడికల్ కాలేజీ స్థాపించడం ద్వారా మనకు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పార్టీకి వ్యతిరేకంగా కేటీఆర్ చేస్తునటువంటి వ్యాఖ్యలను కార్యకర్తలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ఖండించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఇచిన హామీల ప్రకారం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, రూ.500 కి సిలిండర్,

**ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తాం**

రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలు అందజేస్తున్నామని వాటిని కార్యకర్తలు ప్రచారం చేయాలని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సూచించిన పేదవాళ్ళకే అర్హులకు ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు. రాజీవ్ యువవికాసం ద్వారా నిరుపేద నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం 4 లక్షల రూపాయల వరకు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేష్ మహరాజ్, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి,ఏ ఐ సీసి సంతోష్,పీసీసీ పరిశీలకులు వినోద్ కుమార్, నరేందర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ధారా సింగ్, గ్రంథాలయ ఛైర్మెన్ రాజేశ్వర్ రెడ్డి, సత్యం నారాయణ, రత్నా రెడ్డి, మాజీ జడ్పిటిసి లు, పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, వివిధ విభాగల అద్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి





**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

**భూ సమస్యలు ఉన్న ప్రతి వ్యక్తి ఒక రైతు**

**రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి**

**పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన మూసాపేట్ మండలం**

**పోల్కంపల్లి, సంకలమర్ది గ్రామాలలో రెవెన్యూ సదస్సులు**

**(ప్రజాదర్బార్/ మహబూబునగర్)**

భూ భారతి ఆర్ ఓ ఆర్ రెవెన్యూ చట్టం ద్వారా ప్రతి రైతు సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి పేర్కొన్నారు. భూభారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన మూసాపేట్ మండలం పోల్కంపల్లి, సంకల మద్ది గ్రామాలలో బుధవారం ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులకు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నూతన భూ భారతి రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య రైతులకు, ప్రజలకు భూ సమస్యలకు సత్వర పరిష్కారం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో భూభారతి నూతన చట్టం గ్రామసభలు దరఖాస్తుల స్వీకరణలో పైలెట్ ప్రాజెక్టుగా మూసాపేట్ మండలం ఎంపిక అయినందున ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి ఆన్ లైన్ నమోదు చేసి వారికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులకు పంపి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు సాగుతున్నామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పూర్తిగా ఉచిత దరఖాస్తు నమోదు ప్రక్రియ ఆన్ లైన్ వివరాలను యంత్రాంగమే సిద్ధం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తెలిపిన సూచనల ప్రకారం గ్రామ రెవెన్యూ సభలను చేపట్టడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేసవి తీవ్రత నేపథ్యంలో కావలసిన మంచినీరు, టెంటు, కూర్చునేందుకు కుర్చీలు తదితర సౌకర్యాలను కల్పించామని తెలిపారు. మండలం లో ఇంకా భూ సమస్యలు ఏమైనా ఉన్నా రైతులు సంబంధిత గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని, పైలెట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన ఈ గ్రామ సదస్సులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. తాసిల్దార్ రాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ వేగవంతం చేయాలి

**అర్హత కలిగిన నిరుపేదలకు**

**ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసాం**

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**



**(ప్రజాదర్బార్/ మహబూబునగర్)**

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. బుధవారం భూత్పూర్ మండలం లో బట్టుపల్లి గ్రామం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. గ్రామంలో ఇందిర మైండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. బట్టుపల్లి గ్రామంలో 47 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో 31 ఇండ్ల గ్రౌండ్ చేసినట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులు జయమ్మతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటి నిర్మాణం ఎన్ని చదరపు అడుగులు అని అడిగారు. 500 చదరపు అడుగులలో ఉందని జయమ్మ తెలిపారు. మొదటి దశలో పునాది డబ్బులు వచ్చాయా అని కలెక్టర్ అడగగా.. ఇంకా రాలేదని జయమ్మ తెలిపారు. ఇంటి నిర్మాణానికి దశలవారీగా డబ్బులు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఇంటి నిర్మాణానికి మొత్తం ఖర్చు ఎంత అవుతుందని అడిగారు. 10 లక్షలు ఎవరికి కావచ్చని లబ్ధిదారురాలు తెలిపారు. ప్రభుత్వం ఐదు లక్షలు ఇస్తుంది మిగతా ఐదు లక్షలు ఎలా తీరుస్తారు అని కలెక్టర్ వారిని ప్రశ్నించారు. ఇంటి నిర్మాణం చేయడానికి మేస్త్రీలకు ఎంత చెల్లిస్తున్నారు అని మేస్త్రీలతో కలెక్టర్ మాట్లాడారు. పేదల ఇండ్లు తక్కువ ఖర్చుతో నిర్మాణం చేయాలని కలెక్టర్ సూచించారు. తర్వాత గిరమ్మ అనే లబ్ధిదారు ఇంటి నిర్మాణాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం మంజూరు అయినందుకు నీకు ఎలా అనిపిస్తుందని ఆమెను ప్రశ్నించగా.. చాలా ఆనందంగా ఉంది అని గిరమ్మ తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టడానికి ఎంత ఖర్చు వస్తుంది, ఇప్పుడు నీకు పునాదికి ఎంత ఖర్చు వచ్చింది అని ప్రశ్నించగా అధికారులు నిత్యం పరిశీలించి లబ్ధిదారులకు అవగాహన కలిగించి ప్రభుత్వం డిజైన్ ప్రకారం నిర్మించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్:**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా సాఫీగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. బుధవారం భూత్పూర్ మండలం వెలికిచర్ల గ్రామంలో బిఎసిఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. నిర్ణీత తేమశాతం, నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంట నే మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో తార్పాలిన్లు, గన్ని సంచులు కావలసిన ఇతర సౌకర్యాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. రవాణా చేయు సందర్భంలో లారీలు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని, ఎలాంటి జాప్యం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.



## భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్/వర్ధన్నపేట ప్రజాదర్బార్ మే 7:.**

భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకుని గ్రామాలను భూ సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. భూ భారతి అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలన్నారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ అమలవుతున్న వర్ధన్నపేట మండలం కట్రియాల, ఇల్లంద గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సదస్సుల్లో పాల్గొని రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసి, భూ సమస్యలపై రైతులు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేయడమైనది.

బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకున్నారు. భూ భారతిపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్ధన్నపేటను పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డుల తప్పులు, విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, సర్వే నంబర్ల మిస్సింగ్, పట్టా పాస్ పుస్తకాలు లేక పోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసు లు, హద్దుల నిర్ధారణ, పార్ట్ –బీ కింద చేర్చిన భూ ముల తదితర దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపా రు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కను పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్లో గల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టార్పాలిన్ అందుబాటులో ఉంచుకొని ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రావాణా జరిగేలా చూడాలని మిల్లర్లకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో డిఆర్ఓ విజయలక్ష్మి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, తహసీల్దార్ విజయసాగర్, ఆర్డీఓ కార్యాలయ ఏవో రమేష్ సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిబంధనలతో ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు



**మాడుగుల మే7 (ప్రజా దర్బార్)**

మాడుగుల మండలంలోని సుద్ద పెల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ప్రజలందరికీ ఆశ పెట్టి ఇందరమ్మా ఇండ్లు ఇస్తా అనడముతో వారికి వున్నా గుడిషలు రేకుల ఇండ్ల కులగొట్టి అప్పులు తెచ్చి బేస్ మెంట్ సైతం పూర్తికాగా అధికారులు కొత్త నిబంధనలు పెడుతుండడంతో ఇందిరమ్మ లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. గౌరవ శాసనసభ్యులు చొరవ తీసుకొని అధికారులతో మాట్లాడి బిల్లులు మంజూరు చేయించాలని ప్రభుత్వం వెంటనే చోరువ తీసుకొని లబ్ధిదారులకు న్యాయం చేయాలని బి ఆర్ ఎస్ మాజీ తాజా ఎంపీటీసీ గ్యార వెంకటయ్య (చంటి బాబు ), బి ఆర్ ఎస్ అధ్యక్షులు కొప్పుల శివ కుమార్ గౌడ్, మాజీ వై ఎస్ ఎంపీపీ రామ స్వామి,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొప్పుల భరత్ గౌడ్, కొప్పుల శ్రీరాములు గౌడ్, పందుల శ్రీకాంత్ గౌడ్, అయిలబోయిన యాదయ్య, తోట శ్రీను,మీడిదోడి కృష్ణయ్య కోరారు.

## ఉగ్రవాదానికి సమాధానంగా ఆపరేషన్ సింధూర్

**భారత సైన్యానికి సెల్యూట్**

**బి.జె.ఎల్.పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్,మే 7(ప్రజాదర్బార్, ప్రతినిధి)**

భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ ను చేపట్టడం అభినందనీయం, పాకిస్తానులోని మూడు ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది శిబిరాల్లో దాక్కున్న టెర్రరిస్టులను పెద్దసంఖ్యలో ఆపరేషన్ సింధూర్ ద్వారా హతమార్చిన భారత సైన్యానికి అభినందనలు తెలిపారు బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ ను చేపట్టడం పట్ల దశప్రజలంతా గర్వపడుతున్నారని, ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేసేలా చర్యలు తీసుకోవాలంటూ సైన్యానికి ఆదేశిచాడం ద్వారా భారత ప్రధాని మోదీ తీసుకున్న సాహసోపేత నిర్ణయం ప్రపంచానికే దిక్సూచిగా నిలువనుందన్నారు. భారతీయులకు హాని తలపెట్టాలని చూసే దుష్ట శక్తులను మోదీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని, వాటి అంతు చూస్తుందని ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రధాని మోదీ మరోసారి నిరూపించారు. ఆత్మగౌరవ భారత్ ను, దుర్భేధ్య భారత్ ను తన సమర్ధ నాయకత్వం ద్వారా ఆవిష్కరిస్తున్న ప్రధాని మోదీ కి, భారత సైన్యానికి మనస్ఫూర్తిగా అభినందనలు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు దిగిన భారత సైన్యానికి, ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్న ప్రధాని నరేంద్ర మోదీ కి అండగా దేశప్రజలంతా నిలబడాల్సిన సమయమిది.

## తలసేమియా చిన్నారులకు

# అండగా ఉందాం

గ్రామ, పట్టణాల్లో హెచ్‌బీఏ2 టెస్ట్‌లు

సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం

ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, ఏసీపీ నర్సయ్య



**ఖమ్మం ప్రతినిధి, మే 7 (ప్రజాదర్బార్) :** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు అండగా ఉంటాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏదో అయిందని బాధపడొద్దని, ఎలాంటి సహకారం కావాలన్నా ప్రభుత్వం తరుపున అందిస్తాం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి అన్నారు. బుధవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని ఖమ్మంలోని ఐఎంఏ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎంహెచ్ఓ డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ.. తాను చదువుకునే రోజుల్లో తలసేమియా గురించి అప్పుడప్పుడు వినేవాళ్లమని, ఇప్పుడు ఈ తలసేమియాతో బాధపడే చిన్నారులను చూస్తున్నామని ఎక్కువమంది బాధపడుతున్నారని బాధను వ్యక్తం చేశారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలతో పాటు గ్రామాలు, పట్టణాల్లో కూడా తలసేమియాతో బాధపడే వారు ఎంతమంది



ఉన్నారని ప్రభుత్వం తరుపున సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారికి మందులు, ట్రీట్‌మెంట్ ఇస్తామని పేర్కొన్నారు. తాను 2018-19లో ఏడాది గల తలసేమియా పిల్లలను చూశానని పిల్లలు మంచిగా ఎదిగారని సంతోషంగా ఉందన్నారు. తలసేమియా పిల్లల తల్లిదండ్రులు ఆందోళనకు గురికావద్దని ఎటువంటి సహకారం కావాలన్నా తాను అందిస్తానని చెప్పారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారు తలసేమియా లేని వారిని వివాహం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇద్దరికి పాజిటివ్ ఉంటే పిల్లల్ని కనకుండా ఉండటమే మంచిదన్నారు. తలసేమియా పిల్లలు చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఏమీ కాదనే విధంగా ప్రవర్తించాలన్నారు. తలసేమియా దినోత్సవాన్ని నిర్వహించిన సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అనితను డీఎంహెచ్‌వో అభినందించారు. ఏఆర్ ఏసీపీ ఎన్.నర్సయ్య మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు సేవ చేసే కార్యక్రమంలో తమను భాగస్వామ్యం చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ తలసేమియా చిన్నారులకు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. చిన్నారులకు దాతలు అందిస్తున్న సహకారం వారి గొప్ప మనుసును చాటుకుంటుందన్నారు. ఒలీవ్ క్రిప్టో సిస్టమ్స్ సీఈవో జి.భారవి మాట్లాడుతూ.. తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు తాను ఖమ్మం వచ్చినట్లు తెలిపారు. చిన్నారులకు ఎల్లప్పుడు అండగా ఉంటూ సంకల్ప సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతానని తెలిపారు. ఈ సందర్భంగా జేఈఈ మెయిన్స్‌లో ఎస్టీ కెటగిరిలో ఆల్‌ఇండియా 21వ ర్యాంక్ సాధించిన తలసేమియా చిన్నారి అర్జున్‌ను, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన చిన్నారులను ఘనంగా సత్కరించారు. సంస్థ బాధ్యురాలు ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తలసేమియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంటరమణ, వైద్యులు డి.నారాయణమూర్తి, జంగాల సునీల్ కుమార్, కొల్లి అనుదీప్, సాయిబార్గవ్, జాబిశెట్టి రేణుక, లక్ష్మీదీప, వికాస తరంగణి పోలా శ్రీనివాస్, పులిపాటి ప్రసాద్, సంస్థ బాధ్యులు పావని, కస్తూరి, పి.రవిచంద్ర, పి.ఉదయ్‌భాస్కర్, పి.వంశీకిరిటీ, పి.ప్రియా, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత వైమానిక దళాలకు

# కృతజ్ఞతలు తెలిపిన బీజేవైఎం నాయకులు

**యాదాద్రి(బీబీనగర్) మే 07 (ప్రజాదర్బార్)** ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఉగ్రవాద శిబిరాలపై నిర్వహించిన "ఆపరేషన్ సింధూర్" విజయవంతమైన సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలో బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి నేతృత్వంలో భారత వైమానిక దళానికి జేజేలు పలుకుతూ బీబీనగర్ యువత పట్టణం పొడవునా పటాకులు పేల్చి ఆనందోత్సవాలతో బుధవారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణాల్ని పణంగా పెట్టి శత్రు శిబిరాలను ధ్వంసం చేసిన భారత వాయిసేనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొట్ట నవీన్, డి శ్రీధర్, మాజీ ఎంపీటీసీ దాసమోని వెంకటేష్, కడెం పండు, సుదర్శన్, గణేశ్, చెవుగోని విజయ్, బాలు నాయక్, మాజీ వార్డ్ మెంబర్ బి రవి, విశ్వనాథ్ గౌడ్, మహేష్, శ్యాం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీ ఎదుట లొంగిపోయిన సిపిఐ మావోయిస్టులు

జనజీవన స్రవంతిలో కలవాలి

తక్షణ పునరావాసం కల్పిస్తాం

ఎస్పీ శబరీష్ పి.

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 7(ప్రజాదర్బార్):** ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 05 గురు సభ్యులు ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. బుధవారం 07.05. 2025 నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఐదుగురు సభ్యులు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి. ఎదుట లొంగిపోయారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా పోలీసుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులను తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం జిల్లాలో నిర్వహిస్తున్నటువంటి "పోరు కన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి" వంటి అనేక ఆదివాసీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమం ద్వారా లొంగిపోయినటువంటి నిషేదిత మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హోదాలో పనిచేయుచున్న 05 మంది నిషేధిత సిపిఐ మావోయిస్టు కోమటిపల్లి ఆర్ పి సి కి చెందిన 05 గురు సభ్యులు ములుగు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారని ఎస్పీ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు .

లొంగిపోయిన వారి వివరాలు:

1) మఠాని భీమా,కోమటిపల్లి అర్పిసి సభ్యుడు,2) మడావి కోస్, జంగిల్' శాఖ సభ్యుడు కోమటిపల్లి అర్పిసి 3) మడివి అవకా, డీకే ఎ ఎం ఎస్ సభ్యుడు కోమటిపల్లి అర్పిసి 4) వంజం ఊర, కోమటిపల్లి అర్పిసి సభ్యుడు 5) వంజం హుంగి, చైతన్య నాట్య మండలి సభ్యురాలు, కోమటిపల్లి అర్పిసి లొంగిపోయారు.




మావోయిస్టు అగ్రనాయకుల ఆదేశాల మేరకు చత్తీస్గడ్ రాష్ట్రంలో అనేక నేరపూరిత సంఘటనలలో పాల్గొన్నారని ఎస్పీ తెలిపారు. జనవరి, 2027 నుండి నేటివరకు వివిధ స్థాయిలలో పని చేస్తున్న నిషేధిత సిపిఐ మావోయిస్టులు డివిజనల్ కమిటీ సభ్యురాలు, 01. ఏరియా కమిటీ సభ్యులు, 06. పార్టీ సభ్యులు - 11, మావోయిస్టు పార్టీ కి చెందిన జనతన్ సర్కార్ లో వివిధ సంఘాల నుండి మిలిషియా,అర్పిసి, సిఎన్ఎం, డి ఏ కె ఎమ్ ఎస్ లలో పనిచేసినటువంటి 28 సభ్యులు, మొత్తం 47 మంది మావోయిస్టులు స్వచ్ఛందం గా ములుగు పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలవడం జరిగిందన్నారు. భారత దేశంలోనే అత్యుత్తమమైన సరెండర్ పాలసీని తెలంగాణా రాష్ట్రంలో అమలుచేయడం జరుగుతున్నదని, అందులో భాగంగా లొంగిపోయిన నక్సలైట్లకు, వారి పునరావాసం కొరకు 1) వారి మీద ప్రకటించబడి ఉన్న రివార్డు డబ్బులను వారు లొంగిపోయిన 24 గంటలలోపు బ్యాంకు డిడి రూపంలో అందచేయడం, 2) వారికి ఆరోగ్యపరంగా సమస్యలున్నట్లైతే తగు వైద్య చికిత్స చేయించి, నయం చేయించడం,3) వారి యొక్క పునరావాసానికి తగువిధంగా ప్రభుత్వం నుండి సహాయం, తోడ్పాటును అందచేసి, పునరావాసం కల్పించడం, 4) వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి పునరావాసం, ఇతర బాగోగులను చూసుకుంటూ, వారికి అండగా ఉండటం వంటి సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు బయటికి వచ్చి, జనజీవన స్రవంతిలో కలవడానికి ముందుకు వస్తే, వారు ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ, వారు క్షేమంగా బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలపడానికి కావాల్సిన తగు ఏర్పాట్లు చేయడంతో పాటుగా, సరెండర్ పాలసీలో భాగంగా తక్షణమే వారికి పునరావాసాన్నీ ములుగు పోలీస్ కల్పిస్తుందని దీని కొరకు వారి మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు. లొంగిపోయిన నిషేదిత సిపిఐ మావోయిస్టు కోమటిపల్లి అర్పిసి సభ్యులకు ప్రతి ఒక్కరికి 25.000/- రూపాయల తక్షణ సహాయం క్రింద అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ రవీందర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కు గుణపాఠం చెప్పిన భారత్

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి

మోడీ ఏ చర్య చేపట్టినా 140 కోట్ల భారతీయులు అండగా నిలవాలి

భారత సైన్యం తలుచుకుంటే ప్రపంచ పటంలో పాక్ ఉండదు

రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కి ధన్యవాదములు



**కొత్తూరు, మే 07 (ప్రజా దర్బార):** పాక్‌లోని ప్రజాప్రతినిదులు ఉగ్రవాధులను ప్రోత్సహిస్తూ,తీవ్రవాదాన్ని పెంచుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఆగ్రహంవ్యక్తం చేశారు. ఈ సందర్భంగాబుధవారం శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాశ్మీర్ ప్రాంతం పహల్గం లో పాక్ ఉగ్రవాదులు విచక్షణారహితంగా చేసిన దాడిలో అమాయకులైన 26 మంది భారతీయ హిందువులు చనిపోయారని, మహిళల ముందు మగవారి బట్టలు విప్పి మతం అడిగి నుదుటన క్రూరంగా కాల్చి చంపి హిందూ మహిళల నుదుటి సిందూరం తుడిచారని అన్నారు. ఈ చర్యను ప్రపంచం అంత ఖండించిందనీ పహల్గామ్ దాడి అత్యంత హేయమైనదని తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోందని, ఉగ్రవాదానికి పాకిస్థాన్ స్వర్గధామంగా మారిందని అన్నారు. ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి అని, జమ్మూకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవడమే ఉగ్రవాదుల పన్నాగమని చెప్పారు. పహల్గామ్ దాడికి దీటైనా చర్యగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత సైన్యం పాక్ లోని ఉగ్రవాదుల 9 స్థావరాలపై దాడి చేసి, 80 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు. వీర వనితలు పుట్టిన నేల భారతదేశం అని, ఆపరేషన్ సింధూర్ లో తొలిసారి ఆర్మీ మహిళలు పాల్గొని త్రివిద దళాల సాక్షిగా మిస్సైళ్ల రూపంలో దూసుకెల్లి ఉగ్రమూకలను మట్టుబెట్టారని పేర్కొన్నారు. ఇప్పటికైనా భారత్ పై పాక్ తీవ్రవాద దాడులను ఆపాలని,లేదంటే భారత సైన్యం తలుచుకుంటే ప్రపంచ పటంలో పాక్ ఉండదని హెచ్చరించారు. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి వర్యులు రాజ్ నాథ్ సింగ్ గారికి శ్రీవర్ధన్ రెడ్డి గారు ధన్యవాదములు తెలిపారు.

## గత బిఆర్ఎస్ ప్రభుత్వం

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించింది

ఐటీ, పరిశ్రమల, అసెంబ్లీ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

16 నెలల్లో 57 వేల ఉద్యోగాలు కల్పించాం

బిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పులను తీరుస్తూ అంచలంచెలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం

ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సాటి లేరు


ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అతి సన్నిహితుడు



**కొత్తూరు, మే 07 (ప్రజా దర్బార్):** పది ఏండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించిందని ఐటి పరిశ్రమల అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉండి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపాలు చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల నెరవేరుస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒక గాడిలోకి తీసుకొచ్చామని ఆయన తెలిపారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఒక్క ఉద్యోగాన్ని కూడా కల్పించలేదని కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత దాదాపు 57 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రతి పక్షం హోదాలో వున్న బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రగతిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి కోసం పెట్టుబడులు తెస్తూ పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగాన్ని రూపుమాపడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఆయన అన్నారు. ఇంకా కాంగ్రెస్ పార్టీ మూడేళ్ల పాటు అధికారంలో ఉంటుందని ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దామని ఆయన అన్నారు.నాట్కో ట్రస్ట్ యజమాన్యం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని యిన్ని కోట్లతో అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ, గ్రంథాలయం, జిల్లా పరిషత్ పాఠశాలను నిర్మించడం అభినందించాల్సిన విషయమని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విద్యా, వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని అన్ని హంగులతో ప్రతి మండలంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను తీరుస్తూ అంచలంచెలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అతి సన్నిహితుడు.**

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డికి అతిసన్నిహితుడని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అడిగిందే తడవు నిధులు మంజూరు చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఇలాంటి వ్యక్తి మీకు ఎమ్మెల్యేగా లభించడం ఎంతో గర్వించదగ్గ విషయమని మంత్రి శ్రీధర్ బాబు సభాముఖంగా అన్నారు.

**పరిశ్రమల యాజమాన్యాలు రాజకీయా నాయకులను ప్రోత్సహించకండి**

పరిశ్రమల యాజమాన్యాలు రాజకీయ నాయకులను ఎప్పటికీ ప్రోత్సహించవద్దని వారు మీ దగ్గరికి ఏదైనా డబ్బుల కోసం వస్తే కరాకండిగా లేదని తెలుపండి అంటూ వీర్లపల్లి శంకర్ సూచించారు. షాద్ నగర్ పట్టణంలో దాదాపు రూ,15 కోట్లతో జూనియర్ కాలేజ్ భవనాన్ని దాతల సహకారంతో నిర్మిస్తున్నట్లు 35 శాతం రిజల్ట్ ఉండగా ప్రస్తుతం 80 శాతానికి చేరుకుందని త్వరలో 100 శాతంరిజల్ట్ వచ్చేటట్లు తన సహకారాలు విద్యార్థులకు ఎప్పటికీ అందిస్తానని ఆయన అన్నారు. 10 ఏళ్ల క్రితం తాను ఎమ్మెల్యేగా గెలిచి చూపిస్తానని అన్న మాట మీద గెలిచానని ఇప్పటివరకు ఎవరి ముందు తాను చేయిచాప లేదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రూ,5 కోట్లతో నాట్కో ట్రస్ట్ అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ, గ్రంథాలయం, జిల్లా పరిషత్ పాఠశాల నిర్మించడంతో వారికి యాజమాన్యానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అందుకు తాను శక్తి వంచన లేకుండా ఎప్పటికీ కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నాట్కో ట్రస్ట్ డైరెక్టర్ పిఎస్ఆర్ కే ప్రసాద్, సీనియర్ ప్రెసిడెంట్ ఏ, లక్ష్మీనారాయణ, సీనియర్ జనరల్ మేనేజర్ సత్యనారాయణ, జనరల్ మేనేజర్ సాంబశివరావు, జనరల్ మేనేజర్ నాట్కో ట్రస్ట్ వంశీ, నాట్కో ట్రస్టు మేనేజర్ మదన్, జనరల్ మేనేజర్ రమేష్ రాజు, జనరల్ మేనేజర్ కే, ప్రసాద్ షాద్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందెమోహన్, పులిమామిడి రాజేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39 Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com